సంపుటం 11 సంచిక 281

స్థాపితము 1925 రిజిష్టరు H నం 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 10-9-1958 బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయాపైసలు

100912

కుటుంబంలోని ముగ్గురి దారుణ హత్య

బుర్‌హాన్, సెప్టెం 9: ఇక్కడకు 14 మైళ్ళదూరంలోగల పతీ నంది గ్రామంలో బోలానాథ్ రాయ్ (70), బాలికాదాసి (45), బోలా నాథ్ 8 ఏండ్ల కుమారుల్ని ఎవరో రాయ్ యింటిలో దారుణంగా హత్యచేశారు. వారి మృతదేహాలు రక్తప్రవాహం మధ్య నేడు కనుగొన బడినవి. రాయ్ తన ఆస్తిని బాలికాదాసిపేర మార్చాలని నిర్ణయించ డం యిష్టంలేనివారు కత్తిపోట్లతో వారిని హత్యచేసినట్లు భావించబడు తున్నది. ఈ కూనీ ఎవరు చేసింది తెలుసుకోడానికి పోలీసు కుక్కలు మీటా, లికీల సహాయం గైకొనబడును.

దేశభాషల పత్రికల సర్క్యులేషన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9: భారతీయ భాషలలో ప్రచురించబడు తున్న వార్తా పత్రికలు, వార, పక్ష పత్రికల సర్క్యులేషన్ గత ఏడా దిలో చాల వరకూ పెరిగినట్లు నేడు లోకసభకు సమర్పించబడిన 1957 సంవత్సరపు నివేదికద్వారా తెలుస్తున్నది. అయితే మాస పత్రికల సర్క్యులేషన్ తగ్గింది. హిందీ పత్రికల సర్క్యులేషన్ కూడ తగ్గింది. ఇంగ్లీషు పత్రికల సర్క్యులేషన్ చెప్పదగ్గంతగా పెరిగింది. తెలుగు పత్రి కల సర్క్యులేషన్ 28 శాతంలు పెరిగింది. పక్షపత్రికల సర్క్యులేషన్ బాగా పెరిగింది. ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న పత్రికల భాషలు వర వగా: ఇంగ్లీషు, హిందీ, తమిళం, బెంగాలీ, తెలుగు.

అపరిష్కృతసమస్యల పరిష్కారానికి ట్రిబ్యునల్ ఏర్పాటు?

యు.పి. శాసనసభ ప్రస్తుత సెషన్ బాయ్‌కాట్

వందమందికిపైగా ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

లక్నో, సెప్టెం 9

నిన్న యు. పి. శాసనసభలో జరిగిన గలాటా సందర్భంగా ప్రభుత్వం దమననీతిని అనుసరించిందని ఆరోపిస్తూ యీ వేళ పి. ఎస్. పి, కమ్యూనిస్టులు, జనసంఘాలకు చెందిన వందమందికి పైగా శాసనసభ్యులు నేడు వాకౌట్ జరిపారు.

వాకౌట్‌కుముందు ప్రతిపక్షనాయకుడు ఒక ప్రకటనచేస్తూ తాము యీ అసెంబ్లీ సెషన్ మొత్తాన్ని బాయ్‌కాట్ చేయదలిచినట్లు వెల్లడించారు.

నిన్న యు. పి. అసెంబ్లీలో జరిగిన గలాటాను గురించి నేడు తిరిగి అనేక పాయింటాఫ్ ఆర్డర్లు ప్రతిపాదించబడ్డాయి. దానిపై స్పీకర్ శ్రీ ఎ. జి. ఖేర్‌కు, ప్రతిపక్ష నాయకులకు చాల వాగ్వాదం జరిగింది. చాల సార్లు అసెంబ్లీలో ప్రశాంతినికోరుతూ స్పీకర్ ప్రకటనలు చేయవలసి వచ్చింది. 'కొందరు సభా కార్యక్రమాల్ని ఆటంకపరచాలని పనికట్టుకొని వచ్చినట్లున్నారు' అని స్పీకర్ మధ్యలో రిమార్కు చేయడంకూడా వినిపించింది. సాయంత్రానికి వందమందికిపైగా ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ జరిపి, ప్రస్తుత అసెంబ్లీ సెషన్‌ను బాయ్‌కాట్ చేశారు.

ఇద్దరు కాంగ్రెసు సభ్యులు, ఒక ప్రతిపక్ష సభ్యులనుండి తనకు మూడు ప్రివిలేజ్ తీర్మానాలు చేరినట్లు స్పీకర్ ఖేర్ నేడు యు. పి. అసెంబ్లీలో ప్రకటించాడు. కాంగ్రెసు సభ్యులుతెచ్చిన తీర్మానంలో శ్రీ రాజనారాయణ సింగ్ (సోషలిస్టు నాయకుడు) మరో 12 గురు సోషలిస్టులు సభాహక్కులకు భంగకరంగా ప్రవర్తించారని ఆరోపించబడింది. ఈ ఆరోపణలపై శ్రీ రాజనారాయణసింగ్ తదితరుల సంజాయిషీ విననిదే తాను తీర్మానాన్ని అనుమతింప జాలనని స్పీకర్ తెలిపారు. ప్రతిపక్ష తీర్మానంలో నిన్న సోషలిస్టు సభ్యులపై మార్షల్ అక్రమంగా ప్రవర్తించాడని ఆరోపించబడింది. స్పీకర్ అనుమతి ఆదేశాలపై మార్షల్ తగు చర్య తీసుకొన్నందున యీ తీర్మానాన్ని అంగీకరించే వీలులేదని స్పీకర్ ప్రకటించారు. ఇదొక ఫిర్యాదుగా తాను గైకొని విచారణలు జరిపించబోనని స్పీకర్ తెలియజరుస్తూ సభా కార్యక్రమాల్ని నిన్న పి. ఎస్. పి సభ్యులు భంగపరిచారని శాసనసభా కార్యదర్శి నుండి ఫిర్యాదు అందినదని వివరించారు. ఈ ఫిర్యాదులో స్పీకర్ ఆదేశంపై చర్య తీసుకుంటున్న మార్షల్ ఆటంకపరిచారని ఉన్నది. ఇలా ఆటంకపరచడం సభాధికారాల్ని ధిక్కరించడమే కాగలదని ప్రకటించి స్పీకర్ యీ ఫిర్యాదుపై తర్వాత నిర్ణయం తీసుకుంటానన్నారు.

స్పీకర్ ఉత్తర్వుపై నేడు అనుమతి పత్రాలు యివ్వబడనందున ప్రేక్షకుల గ్యాలరీ ఖాళీగా ఉంది

హిమాచల ప్రదేశ్‌లో అమ్మకం పన్ను

సిమ్లా, సెప్టెం 9

తూర్పుపంజాబ్ సాధారణ అమ్మకం పన్నుచట్టం [1948] యూనియన్ ప్రాంతానికి విస్తరింపజేయడం ద్వారా హిమాచలప్రదేశ్ అంతటా తక్షణమే అమల్లోకి వచ్చునట్లుగా అమ్మకంపన్ను అమలు పరచబడింది.

హిమాచల ప్రదేశ్‌లో అమ్మకం పన్ను విధించబడడం ఇదే ప్రథమం.

18 సంవత్సరాల యువతి హత్య

వరంగల్, సెప్టెం 9

కరీంనగర్ జిల్లాకు చెందిన హుసాబాదు గ్రామంలో రమణమ్మ అను యువతి హత్యచేయబడినదని, పోలీసులు ఈసందర్భంగా ఒకరిని కస్టడీలోనికి తీసుకొన్నారని తెలుస్తున్నది.

[మా. వి.]

అధిక పన్నులవలన నగర వ్యాపారం ఇతర చోట్లకు తరలింపు

శ్రీ సీతయ్య గుప్త వెల్లడి

హైద్రాబాదు, సెప్టెం 9

ఆంధ్రప్రదేశ్ ధాన్యాలు, విత్తనాల వ్యాపారుల సంఘ గౌరవ కార్యదర్శి శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త నేడు విలేకరులతో ముచ్చటిస్తూ సెప్టెంబర్ 13 14 తేదీలలో జరగనున్న మహాసభ పన్నుల సేకరణ పద్ధతులు పన్నుల శాఖ ఉద్యోగులు వ్యాపారులపై చేస్తున్న హంగామా మున్నగు సమస్యల్ని చర్చించగలదన్నారు.

ఆక్ట్రాయి, వృత్తిపన్ను తదితర పన్నుల విధింపువలన వ్యాపారం హైద్రాబాద్ నుండి ఆ పన్నులులేని నిజామాబాద్ లాటి యితర ప్రాంతాలకు తరలిపోతున్నదని ఆయనన్నారు. సంఘ అధ్యక్షుడు శ్రీ భగవాన్ దాస్ అగర్వాల్, మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కె. మల్లయ్య గుప్తతో సహా శ్రీ సీతయ్యగుప్త జారీచేసిన సంయుక్త ప్రకటనలో అట్టి పన్నులు విని యోగదారుపై భారాన్ని వేయడమే గాక నగరంలో వ్యాపార సంస్థల ఉనికికి ప్రమాదకరంగా ఉన్నవని ఆయనన్నారు.

రేపు వ్యాపార ప్రతినిధులు సెక్రటేరియట్ ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రిని కలసి వ్యాపారవర్గ సమస్యల్ని చర్చిస్తారు.

నగరానికి శ్రీ మాధవన్ నాయర్ రాక

నేడు నిర్మాణ కార్యకర్తల సమావేశంలో ప్రసంగం

హైద్రాబాదు, సెప్టెం 9

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ కె. పి. మాధవన్ నాయర్ ఎం-పి నేడిక్కడికి వచ్చారు. పి-సి-సి అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డి విమానాశ్రయంలో ఆయనకు స్వాగతమిచ్చి పూలమాలలు వేశారు.

అఖిలభారత కొబ్బరి కమిటీ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన శ్రీ నాయర్ రేపు ఢిల్లీకి బయలుదేరివెళ్ళిపోతారు.

నృత్య, నాటక, సంగీత ఉత్సవం

ఫిబ్రవరిలో అకాడమీ ఏర్పాటు

హైద్రాబాద్, సెప్టెం 9

వచ్చే ఫిబ్రవరి మొదటి వారంలో నృత్య, నాటక, సంగీతాలలో ఏడు రోజుల ఉత్సవం జరపాలని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యవర్గం నేడు నిర్ణయించినది.

"కూచిపూడి" నాట్యంపై గోష్ఠిని ఏర్పాటు చేయాలని అకాడమీ నిర్ణయించినది. కూచిపూడి నృత్య లోకులకు ఒక శిక్షణ పాఠశాలను నెలకొల్పే ప్రశ్నను ఆ గోష్ఠి పరిశీలిస్తుంది.

శ్రీ చిట్టిమళ్ళ రంగయ్యదాస్ (విజయనగరం), శ్రీ ఎస్.రంగస్వామి అయ్యంగార్ (నెల్లూరు), శ్రీ ఓగిరాల వీరరాఘవశర్మ (కొవ్వూరు) మరి ఒకరికికూడ నెలకు 25 చొప్పున అలవెన్సు యివ్వాలని అకాడమీ నిర్ణయించినది.

ఇటీవలి సరిహద్దు సంఘటనలకు ఉభయ ప్రధానుల విచారం

ఢిల్లీలో నెహ్రూ-నూన్ చర్చల ప్రారంభం: చర్చల అనంతరం సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

భారత ప్రధాని నెహ్రూ, పాకిస్తాన్ ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్‌ల మధ్య నేటి సాయంత్రం చర్చలు ప్రారంభమైనవి. సుమారు 2 గంటల 40 నిమిషాలపాటు వారు సరిహద్దు సమస్యలపై చర్చలు జరిపారు. రేపు ఉదయం 11 గంటలకు మళ్ళీ ఉభయ ప్రధానులూ కలుసుకొంటారు.

చర్చలలో నెహ్రూకు కామన్వెల్తు కార్యదర్శి శ్రీ దేశాయ్, పాకిస్తాన్ డివిజన్ డైరెక్టరు శ్రీ కక్కార్ తోడ్పడినారు. పాకిస్తాన్ ప్రధానికి విదేశాంగశాఖ కార్యదర్శి జైగ్ తోడ్పడినారు.

చర్చల అనంతరం ఒప్పందం కుదిరిన అంశాలతో ఒక సంయుక్త ప్రకటన వెలువడుతుందని కొంటున్నారు ఇటీవలి సరిహద్దు సంఘటనలపట్ల ఉభయ ప్రధాన మంత్రులూ విచారం వ్యక్తపరిచారు. సరిహద్దు వివాదాల్ని అంతం చేయాలనే నిర్ణయాన్ని ఉభయులూ వెలిబుచ్చారు.

పశ్చిమ సరిహద్దులో నాలుగు తూర్పు సరిహద్దులో 15 చోట్లగల సరిహద్దు వివాదాల పరిష్కారానికి తమ తమ కామన్వెల్తు కార్యదర్శులు రూపొందించిన ప్రతిపాదనల్ని వారు పరిశీలించినట్లు తెలుస్తున్నది. ఉభయ ప్రధాన మంత్రుల సమావేశంలో ఈ సరిహద్దు వివాదాలలో చాల వరకూ పరిష్కరించబడుతాయనే ఆశాభావాన్ని కరాచీలో జరిగిన కార్యదర్శుల సమావేశం వెలిబుచ్చినది.

1955 మార్చి నాటి ఇండో-పాక్ స్టాండింగ్ కమిటీ నిర్ణయంవలె అపరిష్కృతంగా మిగిలి పోయిన వివాదాల్ని నిష్పక్షపాత ట్రిబ్యునల్ నివేదించాలని ఉభయ ప్రధానులూ అంగీకరించ గలరనుకొంటున్నారు.

.....

యు. పి. సంఘటనలపై 3 విరామ తీర్మానాలు

లోకసభలో స్పీకర్‌చే అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9

ఉత్తర ప్రదేశ్ శాసనసభలో నిన్నటి సంఘటనల్ని గురించిన మూడు వాయిదాతీర్మానాలను ప్రవేశపెట్టాలని నేడు లోకసభలో ప్రతిపక్ష సభ్యులు నోటీసు యిచ్చారు. కాని స్పీకర్ శ్రీ అయ్యంగార్ వాటి ప్రవేశానికి అనుమతిని నిరాకరించారు.

హోంమంత్రి శ్రీ పంత్ వాయిదా తీర్మానాలను వ్యతిరేకిస్తూ అసంఘటనలు విచారకరమైనవన్నారు అయితే స్పీకర్ ఉత్తర్వును వ్యతిరేకించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే ఈతీర్మానాలకు అనుమతించాలన్నారు.

ప్రమాద పరిస్థితులు లేకుండాచేసేటట్లు సభ్యులు వర్తించాలని శ్రీ అశోక మెహతా అన్నారు.

కూరగాయల నిల్వకు నగరంలో ఏర్పాట్లు

వ్యవసాయ మంత్రికి ఇద్దరు శాసనసభ్యుల విజ్ఞప్తి

హైద్రాబాద్, సెప్టెంబర్ 9

తొందరగా చెడిపోయే కూరగాయలు, చేపలు, పండ్లను నిల్వచేయడానికి హైద్రాబాద్ నగరంలో పెద్ద కోల్డు స్టోరేజిని నెలకొల్పాలని శాసనసభ్యులు శ్రీ రంగారెడ్డి, బాగారెడ్డి గారలు నేడు వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డికి సమర్పించిన ఒక మెమోరాండంలో కోరారు.

దీని నిర్మాణానికి మునిసిపల్ కార్పొరేషన్‌గాని, మార్కెటింగ్ శాఖగాని పూనుకోవాలని ఆ మెమోరాండం సూచించినది. వ్యవసాయ శాఖద్వారా అలుగడ్డ విత్తనాల్ని సరఫరాచేయాలని కూడా వారు కోరారు

పసుపుధర తగ్గుదల

పసుపుధర టన్నుకు రు. 500 నుండి రు 50 కి తగ్గిపోవడం గురించి ఆంధ్రప్రదేశ్‌లోని పసుపు ఉత్పత్తిదారులు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డికి విన్నవించుకొన్నారు.

మొత్తం దేశంలోని పసుపులో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లో పండుతుంది.

సిలోన్, పాకిస్తాన్‌లకు ఎగుమతులు తగ్గిపోవడమే పసుపుధర పడిపోవడానికి కారణమని చెప్పబడుతున్నది. పసుపు ఎగుమతి పరిస్థితులు బాగుపడే వరకూ రాష్ట్రప్రభుత్వం తమకు తగు రక్షణల్ని కలిగించాలని ఉత్పత్తిదార్లు కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రింటర్సు

లోలి సమావేశము హైద్రాబాదు రిట్జుహోటల్‌లో యీనెల 13, 14 తేదీలందు జరుగును. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పాల్గొంటారు.

మధ్యప్రాచ్యంలో దాగ్ ప్రయత్నాల వైఫల్యం

చేహాబ్ పదవీస్వీకారాన్ని గూర్చి జోర్డాను ఆందోళన: జోర్డానుపరిష్కారానికి రిఫరెండమేమార్గమని కెయిరో ప్రకటన

అమ్మాన్, సెప్టెం 9

మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపనకై ఐక్యరాజ్య సమితి పనుపున ఆయా రాజ్యాలతో సమాలోచనలు సాగిస్తున్న యునో కార్యదర్శి ప్రధాని డాగ్ హామర్షెల్డు తన సమాలోచనల ఉత్తరార్ధ భాగంలో తిరిగి అమ్మాన్‌కు నిన్న బాగ్దాద్ నుండి చేరుకున్నాడు. హామర్షెల్డు సమాలోచనలు అమ్మాన్ నుండే ప్రారంభమయ్యాయి అక్కడి నుండి ఆతడు టీరుట్ వెళ్ళాడు. కైరోలోకూడ సమాలోచనలు జరిపాడు.

హామర్షెల్డు సమాలోచనలు ఫలించలేదని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి. జోర్డాన్ వాయకులపట్ల తన విధానాన్ని కొంత మార్చుకోకపోవడంవలనే హామర్షెల్డు ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ అబ్దెల్ నాసర్‌ను కోరినప్పటికీ ఏమీ ఫలితం లభించలేదని జోర్డాన్ వర్గాలు తలపోస్తున్నాయి. నిన్ననే కెయిరోరేడియో ఒక బాడ్‌కాస్టుద్వారా జోర్డాన్ సమస్య ప్రస్తుత పరిపాలనా విధానానికి సంబంధించి రిఫరెండం ద్వారా మాత్రమే పరిష్కారము కావలసి ఉందని ప్రకటించింది.

హామర్షెల్డు నేడు అమ్మాన్‌లోఉండి తరువాత మళ్ళీ టీరుట్ వెళ్ళుతాడు.

జోర్డాన్‌లో బ్రిటిష్ దళాలు ప్రమాదస్థితి తొలికే వరకూ ఉండవలసిందేనని జోర్డాన్‌కు సమితి పోలీసు దళం పంపబడరాదనీ ఇప్పటికీ జోర్డాన్ కోరుతూనే ఉన్నందున జోర్డాన్ పద్ధతిలో కూడా ఏమీ మార్పు రాలేదు.

గత పదిహేనుదినాల్లో హామర్షెల్డు అమ్మాన్‌కు రావడం ఇది రెండోసారి. మధ్యప్రాచ్యంలో ఐక్యరాజ్య సమితి భాగ్యరును గౌరవిస్తూనే వీలైనంత త్వరలో జోర్డాన్ లెబనాన్‌లనుండి అమెరికన్ దళాల్ని ఉపసంహరింపజేయడానికి ప్రయత్నించేందుకై పంపబడిన హామర్షెల్డు కృషి ఏమీఫలప్రదం కాలేదు. కాగా పరిస్థితి హామర్షెల్డు న్యూయార్క్‌నుండి బయలుదేరేప్పుడెలా ఉందో అలాగే నేటికీ ఉంది ముందు మారే అవకాశం కూడా కన్పించడంలేదట.

ఈలోగా జోర్డాన్ దృష్టి లెబనాన్ వ్యవహారాల పైపునకుమళ్ళుతున్నది. లెబనాన్ అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన చేహాబ్ యీ నెల 24 న పదవి స్వీకరిస్తాడు. తాను మొట్టమొదటి చర్యగా అమెరికన్ దళాల ఉపసంహరణను కోరుతానని మునుపే చేహాబ్ ప్రకటించిఉన్నందున జోర్డాన్ వర్గాలు కొంత కలవరపాటు చెందుతున్నాయని తెలుస్తున్నది.

(యు. పి. ఐ)

'గోవధ నిషేధానికి వ్యతిరేకిని కాను'

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైద్రాబాద్, సెప్టెం 9

గోవధ నిషేధం దేశ ఆర్థిక ప్రయోజనాలకు అవసరమైతే దానికి తాను వ్యతిరేకిని కానని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఒక శాసనసభ్యురాలికి చెప్పినట్లు తెలుస్తున్నది అయితే ఈ సమస్యలో మత సంబంధమైన ప్రసక్తి కూడదని ఆయనన్నారు.

శాస్త్రీ శాసనసభ గోవధ నిషేధంపై వచ్చిన అనధికార బిల్లు పరిశీలనకు నియమించిన సెలక్టు కమిటీ సభ్యురాలైన శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, [ఎం-ఎల్-ఎ-] ఆ బిల్లును సత్వరమే ఆమోదించడం అవసరమని ముఖ్యమంత్రికి విన్నవించినది. దేశములో పశుసంపద పరిపోషణకుగాను ఆర్థిక దృష్ట్యా యీ నిషేధం అవసరమని ఆమెఅన్నారు. ఎక్కువ పోషక పదార్థాలున్న పాలు, ఆ సంబంధమైన పదార్థాల ఉత్పత్తికి ఈ విధంగా అవరోధం కల్గరాదన్నారు. [యు-పి ఐ]

.....

ఆర్టు కళాశాల విద్యార్థుల కొట్లాట

సంఘ ప్రధాన కార్యదర్శిపై దౌర్జన్యం

హైద్రాబాద్, సెప్టెం 9

విద్యార్థులలో చీలికలు, కొట్లాటల ఫలితంగా నిన్న జరగవలసి ఉన్న విశ్వవిద్యాలయ ఆర్టుస్ కళాశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం వాయిదాపడింది.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రాఘవేంద్రరావును కొందరు విద్యార్థులు తీవ్రంగా కొట్టగా ఆయన మైమరచి పడిపోయాడు మరికొందరు విద్యార్థులు ఈ దౌర్జన్యాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారు. దీనికి బాధ్యులని చెప్పబడే సంఘ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులపై చర్య గైకొనాలని కోరుతూ విద్యార్థులు రెండు రోజులుగా సమ్మెచేస్తున్నారు.

ప్రిన్సిపాల్ దర్యాప్తు చేస్తున్నారు. రేపు మధ్యాహ్నం సమావేశమయ్యే జనరల్ కౌన్సిల్ సమావేశం పరిస్థితిని పరిశీలిస్తుంది (ఎ.ఎన్.ఎస్)

మూడో సంవత్సరంలో జీవిత భీమా వ్యాపారం అభివృద్ధి

మొదటి రెండు సంవత్సరాలలో కంటె రెట్టింపు చేయడానికి ఏజంట్లదీక్ష

తాడేపల్లిగూడెం, సెప్టెం 9

తాడేపల్లిగూడెం తాలూకా లైఫ్ ఇన్సూరెన్సు ఏజంట్సు అసోసియేషన్ కార్యాలయంలో తాలూకాలోని ఏజంట్లు అంతా శ్రీ వంకిన రామకృష్ణ ప్రతాప్ అధ్యక్షతలో సమావేశమై జీవిత భీమా సంస్థ రెండవ వార్షికోత్సవాన్ని అతి వైభవంగా జరుపుకొన్నారు. తాలూకాలోని ఫీల్డుఆఫీసర్లు శ్రీ జూపూడి పురుషోత్తం, గెడ్డం సుబ్బారావుగార్లు పట్టణంలోని ప్రముఖ పాలసీదార్లు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

కార్యదర్శి శ్రీ కె వి సాంబశివరావు సభికుల్ని ఆహ్వానిస్తూ తాలూకాలోని పాలసీదార్లకు యీ అసోసియేషన్ చేసిన సేవను వివరించారు ఫీల్డు ఆఫీసర్ల ప్రోత్సాహం, బ్రాంచి మేనేజర్ల సహకారాలతో యీ తాలూకాలో ఈ రెండు సంవత్సరాలలో వ్యాపారం చాల పెరిగిందన్నారు

ఫీల్డుఆఫీసర్ శ్రీ జూపూడి పురుషోత్తం ప్రసంగిస్తూ ఏజంట్లు క్రమశిక్షణతో పాలసీదార్లకు వాస్తవికమైన సేవచేస్తున్నారనీ,దీనికితోడు అధికార్ల సంపూర్ణ సహకారం వ్యాపారాభివృద్ధికి దోహదం చేసినదన్నారు. బ్రాంచి మేనేజరు శ్రీ డి. వెంకటేశ్వర్లు హయాంలో ఏలూరు బ్రాంచి శ్రీ కె. మాదన్ డివిజనల్ మేనేజర్ హయాంలో బందర్ డివిజను సౌత్ జోన్‌లో అగ్రస్థానాన్ని అలంకరించగలవన్నారు. వారికృషికి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

సభాధ్యక్షులు శ్రీ వంకినరామకృష్ణప్రతాప్ పైవారి అభిప్రాయాలతో ఏకీభవిస్తూ ముచ్చటలో మూడో సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భములో మచిలీపట్నం డివిజన్‌లో జరిగిన మార్పులు అందరికీ ఆనందాన్ని కలిగిస్తున్నవన్నారు.ఫీల్డులోని ఏజంట్లు ఫీల్డుఆఫీసర్ల కష్టసుఖాలు తెలిసిన శ్రీ కె మాదన్ డివిజనల్ మేనేజర్‌గా రావడం తమ అదృష్టమన్నారు. అలాగే ఏలూరు బ్రాంచి మేనేజర్‌గా ఉంటూ ఏజంట్ల కష్టసుఖాలను పంచుకొని ఏలూరు బ్రాంచికి అఖండకీర్తిని సాధించిన శ్రీ తోలేటి రామారావు అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్‌గా ప్రమోట్ చేయబడి బందరు డివిజన్‌లోనే ఉండటం, ఏలూరు బ్రాంచికి అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్‌గా వుంటూ ప్రస్తుతం బ్రాంచిమేనేజర్‌గా శ్రీ డి. వెంకటేశ్వర్లు ప్రమోట్ చేయబడటం హర్షదాయకమన్నారు. మూడోసంవత్సరం గతరెండేండ్లకన్న రెట్టింపు వ్యాపారంచేయుటకు దీక్షవహించాలన్నారు. సభ్యులందరూ హర్షధ్వానాలమధ్య వ్యాపారము రెట్టింపు చేయగలమని దీక్షవహించారు.

సమావేశానంతరం అల్పాహారవిందు జరిగింది. శ్రీ బి.వి.ఎస్.ఎన్. కృష్ణారావు వందనసమర్పణ చేశారు. తాలూకా అసోసియేషన్ పురోభివృద్ధికి శ్రీ వేగేశన రామరాజు యిచ్చిన సహకారానికి ఏజంట్లందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాలు: కేంద్రానికి పంపిన జాబితా

తెలంగాణకు అన్యాయం జరిగిందని శ్రీ హెచ్. సి. హేడా [ఎం.పి] ప్రకటన

హైద్రాబాద్, సెప్టెం 9

ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు నిర్మాణ పథకాలు దాదాపు 20 వరకూ కేంద్రామోదానికై రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. అందులో రెండు పథకాలు మాత్రమే తెలంగాణకు చెందినవి. ఈ మొత్తం పథకాల విలువ 25.97 లక్షలైతే తెలంగాణ పథకాల విలువ 7 లక్షలు. అదికాక తెలంగాణ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం పంపిన జాబితాలో చిట్టచివరన చేర్చబడినందున ప్రాధాన్యం దృష్ట్యా పథకాల్ని కేంద్రం ఏరినప్పుడు చివరకుగల తెలంగాణ ప్రాంతపథకాలు వదిలిపుచ్చబడవచ్చుననికూడా అనుమానించబడుతున్నది.

ఈ వివరాల్ని శ్రీ హెచ్. సి. హేడా (ఎం-పి) తెలియబరుస్తూ ఆయా రాష్ట్రాల పెట్రోలు వాడకాన్నిబట్టి ఆ నిష్పత్తిలో కేంద్రం రోడ్డు నిర్మాణాలకై ధనాన్ని కేటాయిస్తుందనీ అలా కేటాయించిన ధనమే చాలదని సరైన నిష్పత్తి ప్రకారంలేదనీ ఆంధ్రప్రదేశ్ ఎం-పిలు భావిస్తున్నారనీ అందునా తెలంగాణ పెట్రోలు వాడకం నిష్పత్తి ప్రకారం రోడ్డు నిర్మాణ పథకాలు కేంద్రానికి పంపబడక పోవడం 18 పథకాలు ఆంధ్ర ప్రాంతానికి 2 పథకాలు మాత్రమే తెలంగాణకు కేటాయిస్తూ రాష్ట్రప్రభుత్వం జాబితా తయారు చేయడం తెలంగాణ ఎం.పిలకు మరింత ఆందోళన కరంగా ఉందనీ ఆయన వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ప్రతిపాదించిన రోడ్డు నిర్మాణ పథకాలు రెండూ ఇవి: జడ్చర్ల - ఫర్హాబాద్ [2లక్షలు], మహబూబాబాద్-భూపతిపేట [5 లక్షలు].

విదేశీ జోక్యాన్ని ఏమాత్రం సహించం

తమ భూభాగాల్ని విముక్తంచేసేహక్కు చైనాప్రజలకున్నదని చౌ ఎన్ లై ఉద్ఘాటన

పెకింగ్, సెప్టెంబర్ 9

చైనా ప్రధాని చౌఎన్‌లై ఉత్తర కొరియా రిపబ్లిక్ 10 వ వార్షికోత్సవ సందర్భంగా కొరియా రాయబారి చేసినవిందు సందర్భంగా ప్రసంగిస్తూ తమ స్వంత సరిహద్దులోని భూభాగాన్ని విముక్తంచేసే హక్కు చైనా ప్రజలకున్నదన్నారు. ఈవిషయమై విదేశీ జోక్యాన్ని ఎంతమాత్రం సహించేదిలేదని ఆయన అన్నట్లు నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది.

తైవాన్ ప్రాంతంలో సైన్యాల్ని దించి చైనా నడిగడ్డపై దెబ్బతీయాలని అమెరికాఅనుకొంటుండగాదక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ ఉత్తర ప్రాంతాన్ని కబళించగోరుతున్నాడు

అయితే సింగ్మన్‌రీ అలాచేస్తే చైనా ఊరుకొనేదిలేదు. అమెరికాకు కూడ ఈహెచ్చరికనే చేస్తున్నాంఅని ఆయన న్నారు.

ఒకే ఒక చెట్టున్న మామిడిజాతి

పరిపోషణకు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఉత్తర్వు

హైద్రాబాద్, సెప్టెంబర్ 9

"మాదియా" అనే మామిడిరకాల నమూనాను పరిపోషించాలని వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఉత్తర్వుచేశారు.

జహీరాబాద్ తాలూకా పరసాపల్లి గ్రామంలో 800 ఏండ్లనాటి ఈచెట్టు ఒక్కటేఉంది. చేటి ఉదయం ఈచెట్టును చూసిన శ్రీ తిమ్మారెడ్డి దానినుండి అంట్లుతీసి ఆ జాతిని కాపాడవలసిందని వ్యవసాయశాఖను కోరారు.

.....

సిటీ కళాశాల తెలుగు యూనియన్ ఎన్నికలలో కె. పురుషోత్తమరెడ్డి ఉపాధ్యక్షుడుగాను కార్యదర్శిగా సి. హెచ్ మురళీ కృష్ణశర్మ సహాయ కార్యదర్శిగా ఎమ్. ఓంప్రకాశ్ ఎన్నికయినారు.

దయచేయండి. దయచేయండి

నేడే గొప్ప ప్రారంభము

1958 సెప్టెంబర్ 10 తేదీ సా॥ 6-0 గం॥

నేషనల్ హోటల్

(వెజిటేరియన్)

జగదీష్ నికేతన్

(లాయక్ అలీ బిల్డింగ్)

ఆఫ్‌జల్‌గంజ్, హైద్రాబాద్-దక్కన్.

నవీన పద్ధతులతో పరిశుభ్రమైన గాలివచ్చు గదులు

హైక్లాస్ పరిశుభ్రమైన శాకాహారశాల

లోడ్జింగ్ & లాడ్జింగ్

గమనిక:— విద్యార్థులకు ప్రత్యేక తగ్గింపు

నూనె పారిశ్రామిక సహకార సంఘం

నిర్వహణ సమావేశము

కరీంనగర్, సెప్టెంబర్ 9

[illegible] 8-9-58 నాడు [illegible] 12 గంటలనుండి కరీంనగరంలో నూనె పారిశ్రామిక సహకార సంఘ సమావేశము శ్రీ రామచంద్రము (సంఘాధ్యక్షులు) గారి అధ్యక్షతన జరిగినది. శ్రీ వి. పండరి రామారావు (జిల్లా భూదాన కార్యదర్శి) గారు సమావేశమును ప్రారంభిస్తూ సహకారోద్యమము వల్ల కలుగు లాభములే కాకుండా గాంధీ గారి నిర్మాణకార్యక్రమములలో ఒక్కొక్క కుటీర, గ్రామ పరిశ్రమల అభివృద్ధికి గాను ఈ సంఘాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయన్నారు. ఈ సంఘాలు ప్రజల ఆరోగ్యకరమగు జీవనాన్ని పెంపొందించుచు నిరుద్యోగసమస్యను నిర్మూలనజేయుచు, శ్రమ నిష్ఠకు విలువ హెచ్చించుచు సర్వోదయ ఉద్యమానికి సాధనములగుచున్నవన్నారు. ప్రజలకు వీటివల్ల కలుగు లాభములను బాగా నచ్చచెప్పి ఈసంఘాలను బాగా పటిష్ఠము చేయాలన్నారు.

శ్రీ తిరుపతిరావు, కోఆపరేటివ్ సొసయిటీ ఇన్స్పెక్టర్ గారు, మరియు నూనె పారిశ్రామిక విభాగ ఇన్స్పెక్టర్ శ్రీ మోహన్ రావు గారలు సహకార సంఘాలవల్ల కలుగు లాభములను వివరిస్తూ సంఘనియమావళిని సభ్యులకు వివరించారు. సంఘములో ప్రభుత్వ అధికారులగు సభ్యులిద్దరును, ప్రభుత్వేతరులగు ప్రజలచే ఎన్నుకోబడినవారు నలుగురును కలిసి మొత్తం ఆరుగురితో నేమితియుండిన బాగుండదనియు, మేజిమమ్ సమితి సభ్యుల సంఖ్య 11 యుండిన బాగుండుననియు ఆవిధముగ నియమావళిని మార్పుజేసి సంఘమునకు అధికారమివ్వవలెనని కోఆపరేటివ్ రిజిస్ట్రార్ గారిని కోరుతు ఏకగ్రీవముగా తీర్మానం చేయబడెను.

తదనంతరం శ్రీ వి తిరుపతిరావు అధ్యక్షులుగాను, శ్రీ రామచంద్రం గారు కార్యదర్శిగను, శ్రీ తొడపు మారు నారాయణగారు కోశాధికారిగను, శ్రీ భూమలింగంగారు కార్యవర్గ సభ్యులుగను ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.



9 వ సంయుక్తమహాత్తర వారం

బాంబే ఫిలిమ్స్ వారి

యహూదీ

తా॥ సోహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్, నజీర్ హుసేన్, జగ్దీష్, కక్కు & కమలాఛట్టర్జీ.

జమ్ ఉద్ హైదరాబాద్.

రాయల్ హైదరాబాద్

చిత్రా సికింద్రాబాద్.

(శ్రీ సినీ [illegible] వితరణలు)

(Trupix)

[illegible] 19-8-1958 [illegible] 1958 [illegible]

నిర్మాణ కార్యకర్తలు

"నిర్మాణ కార్యకర్తలలో పరస్పరము సరిపడక పోవుట, సంబంధము లేక పోవుట ఉండరాదు. ఇతర సమాజములలో ఈ విధముగా ఉండుటలో అర్థమున్నది. సర్వోదయ సమాజ కార్య నిర్వహణలో కష్ట మనుభవించి తిమా మన పరిస్థితి మన కృషికూడ వెనుకటి రాట్నమువలె ముందుకు పోజాలదు"

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 10

బుధవారము

నగరములో ఆరోగ్యము

సుమారొక సంవత్సరానికి పైగా రాజధాని నగరములో ప్రజల ఆరోగ్యము సంతృప్తి కరముగా లేదు. గడచిన సంవత్సరము ఇన్ఫ్లుయంజా మొదలైన వ్యాధుల వలన ప్రజలకుచాల కష్టము కలిగినది. పాఠశాలలు, కళాశాలలు కొంతకాలము మూసివేయుట జరిగినది. ఈసంవత్సరము మెదడువాపు మొదలైన జ్వరాలు విజృంభించినవి. అక్కడక్కడ కలరా వ్యాధిసోకి ప్రబలినది. మొత్తముమీద, ఆరోగ్యపరిస్థితి బాగుగా లేదనియే చెప్పవలసి యున్నది. కలరా మొదలైనవ్యాధుల నిరోధమునకు పరిశుభ్రమైన జలము మిక్కిలిఅవసరము. హైద్రాబాద్ నగరములో ప్రజలకు లభించుచున్న జలము సరిగా (ఫిల్టర్) పరిశుభ్రము చేయుట జరుగుట లేదని తెలియుచున్నది. ప్రభుత్వము యీ విషయమును పరిశీలించి, నీరు సరిగా శుభ్రపరచుయేర్పాటు గావించి, నిర్మల జలమును ప్రజలకు అందజేయుటకు తగిన చర్యలను గూర్చి గట్టి కట్టుదిట్టాలు గావించవలెనని కోరుచున్నాము.

నగర వీధులలో నొకమారు వెళ్ళి చూచినచో, సందు గొందులలో అపరిశుభ్రమైన ప్రాంతాలు ఎన్నియోకలవని వెల్లడిగాగలదు. రాజమార్గాలకు మిక్కిలి దగ్గరగా ప్రధాన స్థలములలో యీ అపరిశుభ్ర ప్రాంతాల కుక్కయు మరియుమురికివేటలయొక్కయు అస్తిత్వమును మనము చూచుచున్నాము. ఉదాహరణార్థము పోలీగూడ చర్మకారవద్ద టిల్లాఖానా ఆఫీసు ఎదురుగానున్న మురికివేట, వర్షముపడినరోజు అత్యంత దుర్భరముగానుండు సంగతి అందరికి తెలిసిన సత్యమే. సాధారణ దినాలలోకూడ యీ గుడిసెల ప్రాంతము పరిస్థితి చాల అసహ్యకరముగానుండి, అనేక రోగులు ఆహ్వానించుచుండును. ఇటువంటి మురికివేటలు నగరములో [illegible] అక్కడక్కడ కనుపించుచున్నవి. వీనిని శుభ్రపరచుటకు తగిన చర్యలను గైకొనవలసిన బాధ్యత మ్యునిసిపల్ కార్పొరేషన్ మీదను మరియు ఆరోగ్య శాఖమీదకలదు.

నగరవీధులుగూడ ఉండవలసినంత పరిశుభ్రముగా నుండుట లేదు. ముఖ్యముగా కూరగాయల దుకాణాలు, పండ్ల దుకాణాలు మొదలైనవిగల ప్రాంతాలలో పరిస్థితి చాల అనారోగ్యకరముగా కనుపించుచున్నది. పెంటకుప్పలు, మూత్రపు దుర్గంధము ప్రబలముగా నుండు ప్రాంతాలు ఎన్నియో కనుపించుచున్నవి. వానిని పరిశుభ్రముగా నుంచవలసిన కర్తవ్యము పురపాలక సంఘము మీదను, ఆరోగ్య శాఖ మీదను కలదు.

వీధులలో వివిధ వ్యాధులచే బాధపడుచున్న భికుకులు కనుపించుచున్నారు. ముఖ్యముగా కుష్ఠురోగముచే బాధితులగు వారు రోడ్లప్రక్క కాలిబాటలమీదకనుపించుచున్నారు. వారు పబ్లిక్ స్థలాలలో సంచరించుటవలన ప్రజలఆరోగ్యమునకు అపారమైన హానికలుగు ప్రమాదము కనుపించుచున్నది. ఈ వ్యాధులకు గురియైనవారు హోటళ్ళ లోనికివెళ్ళి అక్కడ ఆహారపానీయములను తీసికొను సంఘటనలుకూడ కనుపించుచున్నవి రిక్షాలనునడుపువారిలో కుష్ఠు, క్షయ మొదలైన ఘోర వ్యాధులకు గురియైనవారి నిదర్శనాలు కనుపించుచున్నవి. ఇటువంటి వ్యాధి బాధితులు పబ్లిక్ స్థలాలలో, ప్రజాసముదాయముతో కలిసి మెలసి తిరుగుచున్నందువలన, యీవ్యాధులు ఇతరులకు సంక్రమించు ఘోర ప్రమాదము గోచరించుచున్నది. ఈ విధముగా నగరములోని ఆరోగ్యపరిస్థితి సరిగాలేదనిచెప్పుటకు ఎన్నియో నిదర్శనాలు కనుపించుచున్నవి. ఆరోగ్యశాఖ, పురపాలక సంఘము యీ విషయమై తగినశ్రద్ధ తీసికొని తమ బాధ్యతను, కర్తవ్యమును నిర్వహించవలసిన అవసరము ఎంతయోకలదు.

షిబనులాల్ సక్సేనా నిరశనదీక్ష విరమణ

ప్రధాని నెహ్రూ హామీయిచ్చిన మీదట

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 9

షిబన్‌లాల్ సక్సేనా తన పద్దెనిమిదిరోజుల నిరశనదీక్షను నేడు విరమించారు.

ఉత్తరప్రదేశ్‌లోని ఆహార క్లిష్టతను తొలగించడానికి ప్రభుత్వం అవసరమయిన అన్నిచర్యల తీసుకొనగలదని ప్రధానినెహ్రూ హామీఇస్తూ తమకు లేఖవ్రాసిన మీదట నిరశనదీక్షను ఉపసంహరించుకొనేందుకు నిర్ణయించుకొన్నట్లు శ్రీ సక్సేనా నేడు పార్లమెంటులో వెల్లడిచేశారు.

శ్రీ సక్సేనా లోకసభకు ఉత్తరప్రదేశ్‌నుండి సభ్యులుగా ఎన్నికయినారు. వీరు ప్రస్తుతం యు. పి. లో సాగుతున్న ఆహార అందోళన ఉపసంహరింప బడటం తగునని అభిప్రాయపడినారు.

దోపిడి దొంగల పట్టుబడి

వరంగల్, సెప్టెంబర్ 9

జనగాం పోలీసు సబిన్‌స్పెక్టర్ గోవిందరెడ్డిగారు 12 మంది సాయుధ దోపిడిదారులను అరెస్టు చేసినటుల తెలియవచ్చింది.

గత నెల 11వ తేదీన సూర్యాపేట తాలూకాకు చెందిన తాటిపాముల అనే గ్రామంపై సాయుధ దోపిడిదారులు రాత్రి టూరింగ్ కారులో వచ్చిదాడిజరిపి ఇరువురితులనర్సయ్య గారింటిలో దాదాపు 8వేల విలువ జేయు బంగారు నగలను దోచుకున్నారట ఈ సందర్భంలో పోలీసువారికి చికాకిలయిన ముగ్గురు దొంగలు 5వేల రూపాయిల విలువజేసు వస్త్రములు దొరికినవని బట్టి త్రినాట్ (తి.19 కార్ నూటీలుగూడా లభ్యమయినవని తెలియవచ్చింది. [మా. వి]

ఆంధ్రప్రదేశ్ లో సెకండరీ విద్యా విధానం

కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 17.76 లక్షలు సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9

1958 59లో ఆంధ్రప్రదేశ్ లో సెకండరీ విద్యా పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన పథకాల నిమిత్తం 17 76 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని సంకల్పించినట్లు కేంద్ర విద్యామంత్రి, డాక్టర్ కె.ఎల్. శ్రీ మాలి లోకసభలో శ్రీ ఎమ్.వి కృష్ణరావు ప్రశ్నకు జవాబు చెప్పారు.

విద్యామంత్రి తన ప్రత్యుత్తరంలో ఈ క్రింది ముఖ్య విషయాలు తెలియజేశారు:

నెల్లూరులోని గవర్నమెంటు ట్రైనింగు కళాశాల పోషణ, గవర్నమెంటు ప్రెయినింగు కళాశాలలోని సిబ్బంది పునర్వ్యవస్థీకరణ, గుంటూరులోని సైంట్ జోసఫ్ ట్రెయినింగు కళాశాల భవనాలు ఆటస్థలాలు, నెల్లూరులోని గవర్నమెంటు ట్రెయినింగు కాలేజీ భవనాలు, రాజమండ్రిలోని గవర్నమెంటు ట్రెయినింగు కాలేజీ భవనాలు, మొదలైన వాటికి సంబంధించిన పథకాలను కేంద్రం మంజూరు చేసింది

ప్రభుత్వ విద్యా, వృత్తి సలహా కేంద్రం, గుంటూరులో స్కూళ్ళ డివిజనలు ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఏర్పాటు, ప్రభుత్వపరీక్షల కమిషనరు కార్యాలయంలో 2 అదనపు విభాగాల ఏర్పాటు, ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలలో అదనంగా 10 మంది స్కూలు అసిస్టెంట్ల నియామకం, గుంటూరులోనివి. హెచ్. హిందూ బాలికా ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి గ్రాంటు, చిలకలపూడిలోని ఆర్. వి ఎస్. సి.వి.వి.ఎస్. హైస్కూలు భవన నిర్మాణానికి గ్రాంటు. హయ్యర్ సెకండరీ, బహుళార్థ సాధక పాఠశాలకు పరికరాల సరఫరా, భవన నిర్మాణం, విశాఖపట్నంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకుభవనానిర్మాణం, పౌరశిక్షణ తరగతుల నిర్వహణ, విజయనగరంలోని ఎమ్.ఆర్. కళాశాలను సమగ్రమైన బి.ఇడి. కళాశాలగా మార్చడం, కర్నూలులోని గవర్నమెంటు ట్రెయినింగు కళాశాలలో అదనంగా ఒక క్లార్కు, సెకండరీ గ్రేడ్ టీచర్ల నియమించడం, 3 వ జాలికా పాఠశాల ఇన్‌స్పెక్టోరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం, మహబూబాబాద్, సూర్యాపేటలలోని హైస్కూళ్ళను బహుళార్థ సాధక పాఠశాలలుగా మార్చడం, అగర్వాల్ హైస్కూలును బహుళార్థసాధకపాఠశాలలగా మార్చడం వీటికి సంబంధించిన పథకాలన్నీ మంజూరు అయ్యాయి.

మంజూరు అయిన పథకాలలో మరికొన్ని యివి:—

48 ఉన్నత పాఠశాలల్లో లైబ్రరీల అభివృద్ధి; వరంగల్లులోని బి. ఇడి కళాశాలపునర్వ్యవస్థీకరణ; కొన్ని బహుళార్థక పాఠశాలల్లో కొన్ని తరగతుల పునరుద్ధరణ; జీతాలలో మార్పులు; ప్రభుత్వపు హయ్యర్ సెకండరీ పాఠశాలల్లో అదనపు సిబ్బంది నియామకం హయ్యర్ సెకండరీపాఠశాలల్లో కొత్త తరగతులకు సామగ్రి పరికరాల సరఫరా; 1958 59లో ప్రారంభించబడిన సెకండరీ పాఠశాలలకు తరగతులకు గ్రాంటు; ఉన్నత పాఠశాలలను బహుళార్థసాధక పాఠశాలలుగా మార్చు చేయడం; కొన్ని ముఖ్య విషయాల శోధన విధానాలను అభివృద్ధిపరచడం 17 ఉన్నత పాఠశాలలకు భవనాల నిర్మాణం; గోష్టులఏర్పాటు; జాలికా పాఠశాలల ఇన్‌స్పెక్టోరేట్ కార్యాలయాలు రెండు ఏర్పాటు చేయడము; అదనంగా ఒక ప్రాంతీయ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డెప్యూటీ డైరెక్టరు కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం; డిప్టీ డైరెక్టరు ఆఫీసులకు సిబ్బందిసరఫరా 1958-57 లో ప్రారంభించబడిన 12 ఉన్నత పాఠశాలలు, 128 అదనపు సెక్షన్‌లు పునర్వ్యవస్థీకరణ, 1957-58 లో కియంటలు హైస్కూల్సులో ప్రారంభించబడిన ఉన్నత తరగతులు, అదనపు సెక్షన్‌లకు గ్రాంటు; 1957-58 లో 2 హైస్కూళ్ళను హయ్యరు సెకండరీ, బహుళార్థసాధక పాఠశాలలుగా మార్చడానికి అయిన అదనపు వ్యయం; ఉన్నతతరగతులను బోధించే ఉపాధ్యాయుల వేతనాల సవరణ; 1957-58 లో ఎయిడెడ్ సెకండరీ పాఠశాలల్లో ప్రారంభించడానికిఅనుమతించిన ఉన్నత ప్రారంభాలకు గ్రాంటు; 1957-58 లో లోకలుబోర్డు హైస్కూళ్ళలో ప్రారంభించిన కొత్త తరగతులకు అదనపుసిబ్బందికి కొత్తహైస్కూళ్లకు గ్రాంటు, 1957-58లో హయ్యర్ సెకండరీ లేదా బహుళార్థసాధక పాఠశాలలుగా మార్చిన ఎయిడెడ్ పాఠశాలలకు, గవర్నమెంటు లోకల్ బోర్డుకు పరికరాలు; భవనాలు; ఆటస్థలాలు. 1957-58 లో 4 అదనపు డిస్ట్రిక్టు ఎడ్యుకేషనలు ఆఫీసర్ల కార్యక్రమాలు, పరీక్షత్వపరీక్షల కమిషనరు కార్యాలయంలో అదనంగా రెండు విభాగాల ఏర్పాటు, బేసిక్ విద్యలో 2 గ్రాడ్యుయేటు రిప్రెయినింగు తరగతుల నిర్వహణ; 1957-58 లో హయ్యరు సెకండరీతరగతులు ప్రారంభించదలపెట్టిన స్కూళ్లలో 29 మంది అదనపు టీచర్ల నియామకం; 1956-57 లో హయ్యరుసెకండరీ తరగతులు ప్రారంభించ దలపెట్టిన పాఠశాలల్లో 29 మంది అదనపు ఉపాధ్యాయుల నియామకం.

ఆంధ్ర ప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలకు కేంద్రంనుంచి రూ. 84 లక్షలు

1958-59 లో విశ్వవిద్యాలయాల ఆర్థికసహాయసంస్థ ఆంధ్ర, ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు 88,97,008 రూపాయల సొమ్ముకేటాయించే అవకాశం ఉన్నట్లు కూడా విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి మరోప్రశ్నకుసమాధానంగాచెప్పారు

రాష్ట్రాలకు కేంద్ర ధనసహాయం

రాష్ట్ర పరిపాలనా నిర్వహణకు కేంద్రప్రభుత్వం 1957-58వ సంవత్సరంలో వివిధ రాష్ట్రాలకు తెలియజేసిన ధనసహాయం వివరాలను లోకసభలో శ్రీ అనిరుద్ధసిన్హా ప్రశ్నకు కేంద్ర ప్లానింగు ఉపమంత్రి యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు.

ఆ సహాయం వివరాలు రాష్ట్రాల వారీగా యీ దిగువన లక్షల్లో యివ్వబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్ 1933.84, అస్సాం 629.38, బీహారు 1593.26, బొంబాయి 2483 67, కేరళ 517 64, మధ్యప్రదేశ్ 1933 95, మద్రాసు 1517.30, మైసూరు 1587 10, ఒరిస్సా 1314 17, పంజాబు 1933.47, రాజస్థాన్ 929 19, ఉత్తరప్రదేశ్ 2454.59, పశ్చిమ బెంగాలు 1625 00, జమ్ము—కాశ్మీరు 396 67, మొత్తం 20821.57.

పంజాబు రాష్ట్రానికి యిచ్చిన 1933.47 లక్షల రూపాయలలోను భాక్రానంగల్ ప్రాజెక్టుకు సంబంధించిన ఉమ్మడి కార్యక్రమాలకు యిచ్చిన ధనసహాయం మొత్తంకూడా చేరివుంది.

ఇందుకు సంబంధించిన వ్యయం రాష్ట్రప్రభుత్వాలది కాబట్టి యీ ధనసహాయ వినియోగంపై కేంద్రప్రభుత్వ అజ్మాయిషీవుండదనీ, అయితే ప్రత్యేక పథకాలకు ధనసహాయం జరిగిన పక్షంలో ఆ మొత్తం ఆ పథకాలకే వినియోగమైనదీ లేనిదీ రాష్ట్రప్రభుత్వాలనుంచి నివేదికలను తెప్పించుకొని కేంద్రం తెలుసుకుంటూ వుంటుందనికూడా ఉపమంత్రి వెల్లడించారు.

ఆదిలాబాదు జిల్లాలో వరదలవల్ల నష్టం

కలక్టర్‌కు మెమొరాండం

ఆదిలాబాద్, సెప్టెంబర్ 9

కడమ్ ప్రాజెక్టుకు గండ్లు పడటం అధిక వర్షాలవల్ల కలిగిన నష్టాన్ని వివరిస్తూ ఆదిలాబాద్ జిల్లా కలక్టరుకు బి. గంగారామ్ ఎమ్. ఎల్. సి. ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

నిర్‌పూరు ఆసిఫాబాద్ తాలూకాలలో పదకొండు గ్రామాలు తరవరదలవల్ల పూర్తిగా తుడిచిపెట్టుకొనిపోయినవి. మరొక అయిదు గ్రామాలకు పూర్తిగా కాకున్నా అధికభాగం నష్టం కలిగినది. 100 పైగా ఇండ్లు కూలిపోయినవి

ఈ మెమొరాండంలో వరద బాధితులకు ఆహార ధాన్యాన్ని వస్త్రాన్ని ఇవ్వాలని ఇండ్లు కట్టుకునే స్థలాన్ని చూపించాలని ఇండ్లు కట్టుకోడానికి కలప వగైరా ఇవ్వాలని తక్కావి అప్పులు ఇవ్వాలని కిస్తు రెమిషన్‌ను ఇవ్వాలని కోరబడినది.

అక్టోబర్ 24 నుండి రాష్ట్రమంతటా హర్తాళ్?

హైదరాబాద్, సెప్టెంబర్ 9

యావత్తు ఆంధ్రప్రదేశ్ అంతటా అక్టోబర్ 24 నుండి కాలనిర్ణయం లేకుండా హర్తాళ్ జరపాలని వ్యాపార వర్గాన్ని కోరాలనే ప్రతిపాదనను ఆస్త్రియి, వ్యక్తి పన్ను కమిటీ కార్యాచరణసంఘం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

లోకకార్య క్షేత్రాలు

భారత సేవక సమాజ నూతన కార్యక్రమం

పాట్నా, సెప్టెంబర్ 9

అత్యధిక విస్తృత సంపత్తి కలిగిన లోకకార్య క్షేత్రాలను ఎన్నుకొని అక్టోబరు 2 నుండి భారతసేవక సమాజం తన కార్యక్రమాన్ని కొనసాగించగలదని కేంద్ర భారతసేవక సమాజ ప్రధాన సహకారశాఖ కార్యదర్శి శ్రీ చక్రధర్ అగర్వాల్ నేడిక్కడ ప్రకటించారు.

ఇలా లోకకార్య క్షేత్రాలలో భారతసేవక సమాజం పనిచేయడానికి పూనుకోడం ఇదే ప్రథమం. అధికారోత్పత్తికి, ఆహార పదార్థాలు వృథా కాకుండా జాగ్రత్త వహించడానికి యీ లోకకార్య క్షేత్రాలలో కృషి సాగించవలసివుంటుందట. ఆహారపు అలవాట్లు మార్చేందుకు, దేశంలోలభించే ధాన్యాన్ని సమానంగా పంపిణీ చేసేందుకు కూడా కార్యకర్తలు పని చేస్తారట.

అధికార సంబంధమైన కార్యక్రమాలనే గాకు సమాజం చేపట్టబోదని కూడా శ్రీ అగర్వాల్ తెలిపారు.

మైనర్ ఇరిగేషను స్కీములు

రు. 4 కోట్లు అదనంగా కేటాయింపబడే అవకాశం

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 9

వర్తమాన సంవత్సరంలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకయి ప్లానింగు కమీషన్ రు— 4 కోట్ల అదనంగా అలాటు చేయడానికి అంగీకరించవచ్చునని రాజ్యసభలో ఆహార వ్యవసాయ డిప్యూటీ మంత్రి ఎమ్. వి. కృష్ణప్ప తెలిపారు.

జె. పాచ్. జోషి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ రెండవ ప్రణాళికలోని గత రెండు సంవత్సరాలలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకయి కేటాయించిన మొత్తాన్ని రాష్ట్రాలు వినియోగించుకొన్నాయని తొలి ప్రణాళికలోనే ఈపద్దుపై కేటాయించబడిన మొత్తంపూర్తిగా వినియోగింపబడలేదని కృష్ణప్ప సూచించారు.

గుండ్లకమ్మ వాగులో 16 గురి దుర్మరణం

పెండ్లిపార్టీవారు కర్రమోకులతో కట్టిన తెప్ప ప్రవాహమధ్యంలో చీలిన దుస్సంఘటన

గుంటూరు, సెప్టెంబర్ 9

గుండ్లకమ్మ వాగులో ఒక నాటు బోటులో ప్రయాణం చేస్తున్న 16గురు ఆదివారంరాత్రి బోటు మునకవల్ల ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదము ఇక్కడికి 60 మయిళ్ళ దూరాన గల అద్దంకివద్ద సంభవించింది.

చనిపోయినవారిలోముగ్గురుస్త్రీలు, ముగ్గురు పిల్లలూ ఉన్నారు.

ఇప్పటికి ఆరుశవాలు మాత్రము దొరికాయి.

ఒక పెండ్లి పార్టీవారు— మొత్తము 28 గురు మరో నల్గురు పడవవారు కలిసి - పెద్దపెద్దమోకులను త్రాటితో కట్టి తెప్పవలె చేసి దానిపైగుండ్లకమ్మ వాగును గత ఆదివారం రాత్రి దాటుతుండగా త్రాళ్ళు తెగి మోకులు విడిపోయిన కారణంగా వారంతా ప్రవాహంలో కొట్టుకుపోయారు. కాని ఒక పడవవాడు, మరో 14 గురు మాత్రం ఎలాగో ఒడ్డుకు ఈదుకు వచ్చారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు ప్రమాద స్థలానికి వెళ్ళి దర్యాప్తు చేస్తున్నారు. (యు. పి - ఐ)

చైనా నడిగడ్డపై ఫార్మోజా విమానాలదాడి

పెకింగ్ రేడియో ప్రకటన

పెకింగ్, సెప్టెంబర్ 9

క్విమోయ్‌మట్సూ ద్వీపాలపై చైనా దాడిని విరమించిన తర్వాత జాతీయ చైనా విమానాలు చైనా నడిగడ్డపైగల ఒక గ్రామంపై దాడి చేసినవని ఇందువల్ల ముప్పదిమంది మరణించారని పెకింగ్ రేడియో గత రాత్రి ప్రకటించినది

బోటు మునకవల్ల 40 మంది మృతి

లక్నో, సెప్టెంబర్ 9

ప్రయాణికులునిండిఉన్న ఒకబోటు మరోబోటుతో ఢీకొనడంవల్ల కల్యాణి నదిలో గత ఆదివారం నలుబదిమంది మునిగి చనిపోయి ఉంటారని తలచబడుతున్నది.

ఈబోటులోని ప్రయాణీకులు చేలమ్ జతరానుండి తిరిగి వస్తున్నారట.

ఢిల్లీకి నూన్ రాక

విమానాశ్రయంపద్ద నెహ్రూ ప్రభృతులచే స్వాగతం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9

ప్రధాని నెహ్రూతో సరిహద్దు వివాదాలపై సంప్రదించుటకు ఇక్కడికివచ్చిన పాకిస్థాన్ ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్‌కు ఘనమైన స్వాగతం ఇవ్వబడినది.

పాలంవిమానాశ్రయంలోదిగగానే సంతోషంగా మాట్లాడుతూ తాము ఢిల్లీకి ఏ నిమిత్తం వచ్చారో ఆకార్యం సఫలీకృతం కాగలదని ఆశిస్తున్నామని అన్నారు.

పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక విమానంనుండి నూన్ దిగగానే నెహ్రూ ముందుకు వెళ్ళి కరచాలనంచేసి స్వాగతం చెప్పారు. పాక్ ప్రధానివెంటఆయన భార్య సలహాదారులువచ్చారు. నూన్ విమానం సరిగాఉదయం 11-20 నిముషాలకు పాలం విమానాశ్రయములో దిగినది.

కేంద్ర మంత్రి మండలి సభ్యులు, పలువురు ఎం. పి. లు, దౌత్య ప్రతినిధులు, పౌర సైనిక ఉన్నతాధికారులు తదితరులు పాక్ ప్రధానికి స్వాగతము చెప్పారు. భారత మంత్రిమండలిసభ్యులతో కలసిన తర్వాత నూన్‌కు సైనిక నౌకాదళ మానికరళయానిట్లు గార్డాఫ్ ఆనర్‌ను సమర్పించినవి.

నూన్ పత్రికా ప్రతినిధులతో ఇలా అన్నారు:-

"ఢిల్లికి రావడంనాకు చాలాసంతోషంగా ఉన్నది. ఇక్కడనాకు పలువురు మిత్రులున్నారు. మీ దేశంలో నేను చాలా సంవత్సరాలున్నాను పూర్వ పరిచయాలనుతిరిగిపర్పరచుకొనడంతోపాటు నేను వచ్చిన కార్యం పూర్తి కాగలదని ఆశిస్తున్నాను."

ప్రధాని నెహ్రూ వెంట ఓపెన్ కారులో నూన్ రాష్ట్రపతి భవనానికి వెళ్లారు. నేటి మధ్యాహ్నం ఉభయ ప్రధానులమధ్య సంప్రదింపులుప్రారంభం కాగలవు. నూన్ భారత రాజధానిలో రెండురోజులుంటున్నారు. ఒక్క సరిహద్దు వివాదాలే ఉభయప్రధానుల మధ్య చర్చకు రాగలవు. నేటి సాయంత్రం నూన్ గౌరవార్థం ఇక్కడి పాకిస్థాన్ హైకమిషనర్ విందు ఏర్పాటు చేస్తున్నారు.

ఆయుర్వేద యునానీ వైద్యవిధానపరిశోధనలు

కేంద్రం నుండి లక్ష, రాష్ట్రంచే 20వేల రూపాయలసహాయంతో

పగళాల మంజూరీ

హైదరాబాద్, సెప్టెంబర్ 9

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద రాష్ట్రప్రభుత్వం 20 వేలు, కేంద్రం లక్షరూపాయలు సాయంచేస్తూ ఆయుర్వేద, యునానీ వైద్య విధానాల్లో పరిశోధనలకయి మంజూరు చేయబడ్డాయి

(ఎ-ఎన్-ఎస్-)

రాష్ట్రపోలీసు క్రీడోత్సవాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 9

స్టేట్ పోలీసు ప్రథమ వార్షిక డ్యూటీమీట్ హైద్రాబాద్‌లో సెప్టెంబరు 29, 30 తేదీల్లో జరుగుతుంది. ఫొటోగ్రఫీ, రైఫిల్ రివాల్వర్ షూటింగ్, ప్రథమ చికిత్స, శాస్త్రీయ సహాయం, వైర్లెస్ మున్నగు అంశాలు ఆలిండియా పోలీసు డ్యూటీమీట్‌లో వలెనే ఉండగలవు.

స్టేట్ పోలీసు ద్వితీయ వార్షిక క్రీడోత్సవాలు హైద్రాబాద్‌లోనే అక్టోబరు 28 నుండి నవంబరు 1 వరకు జరుగుతాయి.

[ఎ.ఎన్.ఎస్]

కవిపండిత సత్కారానికై శ్రీ తిక్కవరపు రామిరెడ్డి శాశ్వత నిధి

నగరంలో జరిగిన పరిచయ గోష్ఠిలో ఆయన వితరణ శీలాన్ని గూర్చి పలువురి వివరణ

హైద్రాబాద్, సెప్టెంబర్ 9

"భారతదేశానికి రాష్ట్రభాష కాదగినది సంస్కృతమే. సాంఘిక రాజకీయ ప్రాదేశిక సౌభాత్రాల దృష్ట్యాహిందీని గాంధీజీ అభిమానించారు. ఆ విలువల మీద అది రాష్ట్రభాషకావించబడింది. కాని భారతదేశ సంస్కృతి, సాహిత్య, వైజ్ఞానికాధ్యాత్మిక విలువల దృష్ట్యా రాష్ట్రభాష కాదగిన భాషసంస్కృతము" అని నిన్న సాయంత్రం ఆంధ్ర రచయితల సంఘం ఆధ్వర్యాన కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో జరిగిన పరిచయ గోష్ఠిలో శ్రీ తిక్కవరపు రామిరెడ్డి పేర్కొన్నారు

సభకు రచయితల సంఘాధ్యక్షుడు ఆచార్య కాండపల్లి లక్ష్మీనరసం అధ్యక్షత వహించారు. కార్యదర్శి డా॥ బి. రామరాజు పరిచయ ప్రసంగంచేశారు.

శ్రీ తిక్కవరపు రామిరెడ్డి తమ ప్రసంగంలో కవితాప్రాధాన్యాన్ని ప్రస్తావించారు కవిత్వానికి విలువ కట్టజాలమనీ, ఉన్నతాదర్శాలను, మార్గదర్శకత్వాన్ని కవులు నిర్మించాలనీ, యీ అధునాతన యుగంలో స్వాతంత్ర్యోద్యమ పరిణామంతరం దేశాన్ని నిజాయితీతో అభివృద్ధి పథంలో నడుపడానికి అనువైన ఉత్తేజాన్ని కవులు కల్పించాలనీ ఆయన కోరారు సంస్కృత సాహిత్యంలోగల విలువైన భావనిధులన్నింటినీ తెలుగు కవులు వినియోగించుకొని సమాజపరం చేయాలని ఆయన ఆశించారు.

శ్రీ తిక్కవరపు రామిరెడ్డి వితరణ శీలాన్ని సాహిత్య పోషకత్వాన్ని వివరిస్తూ శ్రీయుతులు మాలకొండారెడ్డి, దాశరథి, వేదాల తిరుపతిరావుగార్లు ప్రసంగించారు ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపన సమయంలోనే 25వేలు విరాళ మిచ్చిన వదాన్యులనీ, కావలి కళాశాలకు 50 వేలు సహాయం చేశారనీ వక్తృత్వ రంగంలోనేకాక విద్యాపరిజ్ఞానిక రంగాల కాయన అందించిన సహాయం మరుపురాని ఉన్నతమైనదనీ శ్రీ మాలకొండారెడ్డి అన్నారు.

వేదాద్రి నృసింహోపాలయాన్ని విద్యాధ్యాలా యోపాహనం కావించడం, తాము రసజ్ఞులు కావున మనస్సు తెక్కిన కావ్యాన్ని తప్పక ముద్రించి రచయితల్ని అడగకుండానే సత్కరించడం, సత్కరించ దలుచుకున్న వ్యక్తిపై ఉంచిన బాధ్యతల నాయన ఒకవేళ తీర్చకపోయినా ఆ ఉద్దిష్ట వ్యక్తికే సత్కారాన్ని అందజేయడం మున్నగు విశేషాంశాలు శ్రీ రామిరెడ్డిలో ఉన్నాయనీ వారిది విద్వద్వంశమనీ 'ఫీడే

రేడియో

హైదరాబాద్

గురువారం, సెప్టెంబర్ 11

హైదరాబాదు-ఎ.
405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమవివరణ 7-00 తె-వా, 7-15 టి. వి. విశ్వనాథన్ 8-00 అ॰-వా, 8-15 హిం-వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం, 8-45 ప్రాంతీయ సంగీత్ (భ), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 భాగ్యరీ [భ] 1-00 మహిళామండలి (మద్రాస్ నుండి రిలే) 1-30 లయవిన్యాసం: లయ విద్యాంసులు 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2-50 విరామ సంగీతము (భ), 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే), 3-30 విరామ సంగీతము (భ), 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన-

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 ప్రాంతీయ, 7-30 తెలుగుకవుల కావ్యమాధ్యాలు: 7-45 సుబ్రహ్మణ్య భారతి కీర్తనలు: పాలఘాట్ కె. వి. నారాయణ స్వామి (మద్రాసు నుండి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 ఆంధ్ర దేశపు జానపద గీతాలు, 8-55 విరామసంగీతము (భ), 9-00 అం-వా, 9-15 లలితసంగీతము: పి. సూర్యారావు, 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము, సుజలం సుఫలం తుంగభద్రాప్రాజెక్టు, 10-00 సంగీతగోష్ఠి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైదరాబాదు- ఎ వలె, 8-15 టి.ఆర్. మహాలింగం: వేణువు 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

90.88 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు- ఎ వలె, 2-00 టి. ఎమ్. రాజగోపాలశర్మ (భ), 2-20 హైదరాబాద్- ఎ వలె, 8-45 తంజావూర్ లక్ష్మీనారాయణ భాగవతర్ (భ), 4-15 వాతావరణ సూచన.

సా॥ 6-00 హైదరాబాదు- ఎ వలె 9-15 రాధ, జయలక్ష్మి (భ), 9-30 హైదరాబాద్ ఎ వలె 10-00 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వ యొలిన్ 10-30 వాతావరణ సూచన.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం. 6-35 ప్రసారతరంగిణి 6-40 భక్తి రంజని: రామదాసు సంకీర్తనలు, 7-00 తె-వా, 7-15 టి. వి. విశ్వనాథన్ (హైదరాబాదు నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 00 అం వా. 8-15 హిం. వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళామండలి (మద్రాసునుండి రిలే) 1-30 శాస్త్రీయ సంగీతం (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వ యొలిన్: లయవిద్వాంసుడు 2-20 ఉన్నతపాఠశాల విద్యార్థుల కు (హైదరాబాదునుండి రిలే) 2-50 వ యొలిన్: లయ విద్వాంసుడు, 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 తెలుగు కవుల కావ్యమాధ్యాలు: (హైదరాబాదునుండి రిలే), 7-45 సుబ్రహ్మణ్య భారతి పాటలు: పాలఘాట్ కె. వి. నారాయణస్వామి, (మద్రాసు నుండి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 ఆంధ్ర దేశపు జానపద గీతాలు, 8-55 విరామసంగీతము (భ), 9-00 అం-వా, 9-15 లలితసంగీతము: పి సూర్యారావు, 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము, సుజలం సుఫలం తుంగభద్రాప్రాజెక్టు, 10-00 సంగీతగోష్ఠి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నేటిరాత్రి — నేటిరాత్రి

ప్రభాత్ పిక్చర్స్

ఆడపెత్తనం

తా॥ అంజలి, నాగేశ్వరరావు రేలంగి.

రీగల్ - హైదరాబాద్.

మరియు రామాటాకీస్ - వరంగల్. అశోక్ - నిజామాబాద్.

నేడే చూడండి.

జలరుహా వారి *రాజనందిని*

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, రేలంగి, గుమ్మడి.

డైరెక్షన్ :- వేదాంతం రాఘవయ్య.

రాహత్ మహల్ & రంజిత్

ముషీరాబాద్. రాయ్‌చూర్.

(CIMA) నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

నేటిరాత్రి — నేటిరాత్రి

గాంధి & చోక్షి వారి

నయాకదమ్

తా॥ బాలరాజ్ సహాని, సులోచన, దేశిఇరాని, లలితాపావర్, వజీర్ హుసేన్, ఆగ, భగవాన్.

దర్శకత్వము: ఎన్. కె. వాలి.

మినర్వా - సికింద్రాబాద్.

జనవరినుండి పోర్చుగీసు భూభాగంలో 'ఎస్కుడా' నాణెం ప్రవేశకరణ

లోకసభలో ప్రశ్నలకు నెహ్రూ జవాబులు

న్యూఢిల్లీ, సెప్టెం 9

భారతదేశంలోని పోర్చుగీసు భూభాగాల్లో 1959 జనవరి 1 నుండి ప్రస్తుతం అమల్లో ఉన్న పోర్చుగీసు రూపాయి నాణానికిబదులు "ఎస్కుడో" నాణాన్ని ప్రవేశ పెట్టడానికి పోర్చుగీసు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం నాణెపు పేరుమారడం తప్ప ఇండియా ఆర్థిక పరిస్థితిపై ఏ లాంటి ప్రభావమూ ఉండబోదని లోకసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా జవాబిస్తూ ప్రధాని నెహ్రూ తెలిపారు. అయినా కొన్ని అవాంఛనీయ రాజకీయ పరిణామాలు సంభవించవచ్చునంటూ శ్రీ నెహ్రూ వాటిని నిరోధించేందుకు ఏ చర్యలు తీసుకోవాలా అని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనికూడా ఆయన అన్నారు.

గోవా – పాకిస్తాన్‌ల మధ్య పాకిస్తాన్ కుదుర్చుకున్న వాణిజ్య విమాన యాన ఒడంబడికల్ని గురించి ఒక ప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబిస్తూ ఇతర దేశాల్లో ఇష్టమున్నఒడంబడికలు కుదుర్చుకొనే హక్కు పాకిస్తాన్‌కు ఉందనీ కాని కొన్ని ఒప్పందాలు ఇండియా పట్ల ఉన్న ద్వేషంవల్ల చేసుకోబడినవైనందుకుమాత్రం విచారిస్తున్నామనీ ఇండియావలె పాకిస్తాన్‌కూడా కలోనియల్ ఆధిపత్యంపట్ల అనుభవం కలిగి ఉన్నదైకూడా గోవా విషయంలో కలోనియల్ ఆధిపత్యాన్ని సమర్థించడం శోచనీయమనీ వెల్లడించారు.

[యు.పి.ఐ.]

చైనా సముద్రభాగంలోకి అమెరికన్ నౌకలప్రవేశం

పెకింగ్ ఆక్షేపణ

పెకింగ్, సెప్టెం 9

ఎనిమిది అమెరికన్ యుద్ధనౌకలు చైనా సముద్రజల పరిధిలోనికి కాలాలని ప్రవేశించినవని గతరాత్రి ప్రజా చైనా ఆరోపించినది.

ఇందుకు చైనా ప్రభుత్వం ఆక్షేపణను తెలుపుతూ ఇట్టి చర్యల సహించేది లేదని హెచ్చరించినది.

.....

యు.పి. సత్యాగ్రహం: 230 మంది అరెస్టు

లక్నో, సెప్టెంబర్ 9

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఆహారవిధానానికి నిరసనగా ప్రజాసోషలిస్టు పార్టీ ప్రారంభించిన సత్యాగ్రహం సందర్భముగా ఇప్పటికి యు.పి. అన్ని ప్రాంతాల్లోను 214 గురు అరెస్టయ్యారనిమొన్న సాయంత్రం అధికారప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ అరెస్టయినవారిలో ఇద్దరు ఎం. పి లు శ్రీ పరోజ్ పాండే కమ్యూ., రాంజీవర్మ [పి. ఎస్. పి] నారు. వీరు కాక నిన్న సాయం ఉం మరో 15 గురు అరెస్టయ్యారు. త్రలో యు. పి. ప్రతిపక్ష నాయకుడు వీరి త్రిలోక్ సింగ్, రాష్ట్ర కౌన్సిల్ శ్రీ పక్షనాయకుడు డా॥ ఎ. జె. ఫరీ ప్రతి కూడా ఉన్నారు.

లక్నో లో సత్యాగ్రహం 11 వ తేదీనుండి ప్రారంభ మవుతుంది.

[యు. పి. ఐ]

క్విమోయ్ దీవులపై కాల్పులు

తైవాన్, సెప్టెం 9

క్విమోయ్ మరియు దాని సమీప ద్వీపంపై కమ్యూనిస్టు చైనా ఫిరంగి దళాలు 68314 గుండ్లు కురిపించినదట తొలికాల్పులకన్నా ఇందు 20 వేల రౌండ్లు ఎక్కువగా ఉపయోగింపబడినవని తెలుసబడుచున్నది.

వరద దెబ్బతిన్న గ్రామ ప్రదేశాలు మార్చే ప్రయత్నాలు

వరంగల్లు తాలూకాలో నష్టాల వివరాలు

[మా. వి]

వరంగల్లు, సెప్టెం 9

గోదావరివరదలకు గురైనపటూరి నాగారం, కన్నయ్యగూడెం, రాజన్నపేట, కొత్తూరు, గంగుగూడెం, చింతగూడెం, బుట్టాయిగూడెం, గూడ్ రేవు మొదలగు గ్రామాలలో అయిదు రోజులపాటు వర్యటించి బాధితులకు ఆహార, వస్త్ర, ఔషధ సదుపాయాలను కల్పించి జిల్లా కలెక్టర్ శ్రీ మొహిసిన్ బిన్ షబీర్ శనివారం వాడు నగరానికి చేరుకున్నారు.

ఆయన పత్రికా విలేఖరులతో ఇలా తెలియబరిచారు:

దాదాపు 1958 లో వచ్చినంతగా వరదలు ఈ సంవత్సరం కూడా వచ్చాయి. అప్పట్లో గురైన గ్రామాలే తిరిగి ఈ వరదలకు గురైనవి. అందువల్ల గూడ్ రేవుల, తుపాకులగూడెం, కొత్తగూడెం గ్రామాలను ఇప్పుడుంటున్న చోటునుండి రెండు మైళ్ళు వెనుకకు తరలించి గృహ నిర్మాణాలకుగాను సదుపాయాలు గ్రామ ప్రజలకు కల్పించబడుతున్నాయి. పటూరి నాగారం కూడా రోడ్డువైపుకు అరమైలు దూరం మార్చబడుతుంది. కొత్తగా నిర్మించబడే గ్రామాలలో బావులుత్రవ్వడానికి 80 వేలు మంజూరుచేయటం జరిగింది.

1958 లో పటూరి నాగారాన్ని మరొకచోటికి మార్చటంవల్ల ఆ ప్రాంతంలో నీటి వనరులు లేకపోవటంవల్ల మూడు మాసాల అనంతరం ప్రజలు పూర్వపు ప్రాంతానికే వచ్చారట.

గత నెల 31 వ తేదీవరకు అధిక వర్షాలవల్ల పది ఎకరాల పైచిలుకు గల, 92 పది ఎకరాలకులోపు ఆయకుట్టుగల 845 చెరువులకు, కుంటలకు గండ్లు పడ్డాయి. 22497 ఎకరాల 8 గుంటల ఆయకట్టుక్రింద చెరువులు కుంటలకు గండ్లు పడ్డాయి. తాలూకాలవారీగా వరంగల్ తాలూకాలో 169 జనగాం 95 పరకాల 23 మానుకోట 21 నర్సంపేట 72 ములుగు 63 మొత్తం 437 చెరువులకు, కుంటలకు గండ్లు పడ్డాయి.

ఈ ప్రాంత అసెంబ్లీ సభ్యుడు శ్రీ రాజేశ్వరరావు వరద బాధితులపట్ల శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్. యతిరాజరావు ఒక పత్రికా ప్రకటనచేస్తూ జిల్లా కలెక్టరు, తదితర అధికారులు స్థానిక రోటరీ క్లబ్బు, పాఠశాలల విద్యార్థులు బాధితులపట్ల చూపినఅదరాభిమానాలకుకృతజ్ఞతలు వెల్లడించారు శ్రీ టి. హయగ్రీవాచారి, (ఎం. ఎల్. ఏ.) ఇలా తెలిపారు:

అసలే వెనుకబడి ఉన్నదనుకున్న తెలంగాణా ప్రాంతానికి కడెం ప్రాజెక్టు ఒక స్వరూపాన్ని చేకూర్చింది- దానికి గండ్లు పడటం ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలలోని ప్రజలకు చాలా నష్టదాయకం- కేంద్రం ఆసరాతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును తిరిగి నిర్మించుటకు శీఘ్ర చర్యలు తీసుకోవాలి. ఇలా గండ్లు పడటానికిగల కారణాలేమిటో వెంటనే దర్యాప్తు చేయించాలి కూడా.

పటూరి నాగారం, ప్రజలు మరియు దరిదాపులలోగల దాదాపు 7 గ్రామాలలోని ప్రజలు గోదావరి నదీ జలాలవల్ల పడిన బాధలపట్ల తమ సానుభూతిని ఆయన ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో అడపా దడపా పదో ఒక ప్రాంతంలో వరదలు వస్తుండటం వాటికి ప్రజలు బాధపడటం జరుగుచున్నది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వరద బాధిత సహాయనిధిని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

భారతదేశంలోని ఆర్డునెన్సు ఫ్యాక్టరీలు

రెండున్నర లక్షల సివిలియన్ ఉద్యోగులకు పనికల్పిస్తున్న 19 ఫ్యాక్టరీల అభివృద్ధికృషి సమీక్ష

కొత్తఢిల్లీ, సెప్టెం 9

దేశరక్షణకార్యత శేవలంసాయుధ బలాలదేనన్న పాతకాలపు అభిప్రాయం ఆధునిక ప్రపంచ పరిస్థితులకు యెంతమాత్రం వర్తించదని తేలిపోయింది. ద్వితీయ ప్రపంచ యుద్ధం యీగుణపాఠాన్ని మనకు నేర్పింది. యుద్ధ రంగాలలోను సముద్ర, ఆకాశ రంగాలలోను ప్రదర్శించిన శక్తిసామర్థ్యాలకు తోడు, విజయాన్ని పొందిన దేశాలలోని ఫ్యాక్టరీలు, కర్మాగారాలు విశేషంగా సహాయపడడంవల్ల గెలుపుసాధ్యమైనదని రెండవ ప్రపంచయుద్ధంవల్ల స్పష్టపడింది-

పటిష్ఠమయిన పారిశ్రామిక ఉత్పత్తి శక్తి, సాంకేతిక పాండిత్యం లేనిచోటవ్ ఏదేశం తన్నుతాను రక్షించుకోలేదు. ఈపరమసత్యం ముఖ్యంగా భారతదేశానికి తప్పక వర్తిస్తుంది. వైశాల్యరీత్యా భారతదేశ ఉనికి రీత్యాను, 9,900 మైళ్ళ పొడవుగల భూభాగపు సరిహద్దులు, 3,500 మైళ్ళకోస్తా వుండడంవల్లనూ, ప్రత్యేకమైన రక్షణ సమస్యలు ఏర్పడ్డాయి. సహజ సంపదలు అపారంగావున్నా వాటి వినియోగం యిప్పటివరకూ నామమాత్రముగానే ఉంది.

అంతర్గతంగా వుండిపోయిన యీ సహజ సంపదను సద్వినియోగం చేసుకోవలసిన పరిస్థితులలో అత్యవసరం. జనాభా విషయంలో చైనా తర్వాత భారతదేశాన్నే చెప్పుకోవాలి. యీ కారణాలవల్ల భారతదేశం యొక్క ఉత్పత్తి శక్తిని యితరదేశాలతో దీటుగా పెంపొందించుకోవాలి. దురాక్రమణ చర్యలకు గాక దేశ స్వాతంత్ర్యాన్నీ, సరిహద్దులను రక్షించుకోడానికి రక్షణశక్తిని విశేషంగా అభివృద్ధి చేయాలి.

ఆధునిక రక్షణ ఉపకరణాల ఉత్పత్తికి ప్రత్యేక ప్రాధాన్యం అవసరమవుతున్నది ఆధునిక ఆయుధాలలో అతి తక్కువ శక్తిగల వాటిని తయారు చేయడానికి సైతం ప్రత్యేక పరిజ్ఞానం విశేష సామర్థ్యం వుండాలి పరిశోధనలు సాగించే ఉన్నతశ్రేణికి చెందిన శాస్త్రవేత్తలుపుష్కలంగా వుంటేతప్ప రక్షణ సమస్యలపరిష్కారంలో ఏదేశం తోటి స్వదేశాలతోపాటు ముందుకు సాగడానికి సాధ్యపడదు.

ఇంతేకాదు యుద్ధరంగంలోని సైనికునికి అవసరమైన వాటన్నింటినీ అందించగలనానావిధపరిశ్రమలువుండాలి సాయుధబలాలు అగ్రరక్షణశ్రేణి వంటివి: కాని వాటి రక్షణశక్తి జాతి రక్షణ శక్తిమీదే ఆధారపడి వున్నది దేశరక్షణశక్తి ప్రజల సామర్థ్యం, శక్తి యుక్తులు, బుద్ధికుశలతలపైనే ఆధారపడిఉన్నదని భారతప్రధాని పేర్కొన్నారు.

ఈనాడు జాతిరక్షణ శక్తికిసాయుధ బలాలు ఎంతఅవసరమో, ఆధునిక ఆయుధాలుకూడ అంతవరకే. ముడిసరుకును ఎంచుకోడంలోను, ఉత్పత్తి విధానాల నిర్వహణలోను, ఆర్డునెన్సు ఫ్యాక్టరీలలో ఉత్పత్తిఅయిన సామగ్రిని పరీక్షించడంలోను కడుజాగ్రత్త కలిగి వుండడం అత్యవసరమైంది. ఈ ఫ్యాక్టరీలు తయారుచేసే ఆయుధ సామగ్రి అత్యుత్తమమైన నాణ్యాన్ని కలిగి వుండాలి.

భారతదేశంలో ప్రభుత్వ రంగంలో గల పెద్ద పరిశ్రమలలో రక్షణ పరిశ్రమలుద్వితీయస్థానాన్ని కలిగివున్నాయి. వీటివిస్తరణకు పెచ్చు అవకాశాలు ఉన్నాయి ఇటు సాయుధ బలాలకూ, అటు ప్రజలకు అవసరమయిన వస్తువులను యీ ఫ్యాక్టరీలు తయారు చేస్తున్నాయి.

పారిశ్రామిక ఉత్పత్తుల పెంపుదలకు తీసుకొన్న చర్యలన్నీ రక్షణ పరిశ్రమలకు కూడ వుపయోగపడ్డాయి. శాంతికాలంలో రక్షణ పరికరాల అవసరం అతిస్వల్పం, పెద్ద పెద్ద ఆయుధోత్పత్తి కర్మాగారాలను నిర్వహించడానికి వ్యయం విపరీతంగా పెరిగిపోతుంది. యుద్ధ సమయంలో రక్షణ పరికరాలకు విదేశాల మీద ఆధారపడడం ప్రమాదకరం కాబట్టి, దేశంలోని పారిశ్రామిక ఉత్పత్తిశక్తిని పూర్తిగా రక్షణ ఉత్పత్తులకు వినియోగించాలి. రక్షణ ఉత్పత్తుల విషయంలో స్వయం సమృద్ధిని సాధించడం అత్యవసరం.

భారతదేశానికి స్వాతంత్ర్యం రాగానే రక్షణ పరికరాలను దేశంలోనే వుత్పత్తి చేయడానికి తొలి చర్య తీసుకున్నారు. 1947 కు పూర్వం యీ దేశంలో ఉన్న ఆర్డునెన్సు ఫ్యాక్టరీలను మరింత అభివృద్ధి చేయడానికి వీలు కలిగింది. అవి సంప్రదాయక ఆయుధాలను చాల పరిమితంగా తయారు చేసేవి. ఇప్పుడవి బాగా విస్తరింపచేయబడ్డాయి.

దేశంలోని వివిధ ప్రాంతాలలోను యీనాడు మొత్తం 19 ఆర్డునెన్సు ఫ్యాక్టరీలున్నాయి. వీటిలో రెండున్నర లక్షల మందికి పైగా సివిలియను ఉద్యోగులు పనిచేస్తున్నారు.

ప్రభుత్వ యాజమాన్యం కిందగల అతి పెద్ద పారిశ్రామికసంస్థల సముదాయానికి చెందిన యీ ఆర్డునెన్సు ఫ్యాక్టరీల చరిత్ర కొన్ని శతాబ్దాలకిందే ప్రారంభమైంది. మొట్టమొదటి ఆర్డునెన్సు ఫ్యాక్టరీ 1884 సంవత్సరంతో కలకత్తాలో వెలిసింది.

మందుగుండుసామగ్రితోసహా అనేక రకాల ఆయుధాలను తయారు చేయడానికి అవసరమైన ముడి సరుకులు, పరికరాలు పెచ్చు భాగం యిప్పుడు ఆర్డునెన్సు ఫ్యాక్టరీలే వుత్పత్తి చేస్తున్నాయి. ఇటీవలివరకూ సైనికశాఖకు అవసరమైనవాటిని మాత్రం తయారు చేసేవి గాని కొలదికాలంనుంచీ నౌకా వైమానిక శాఖల అవసరాలను యీ ఫ్యాక్టరీలు తీరుస్తున్నాయి. దేశీయ ముడిసరుకుతో యీ ఉత్పత్తులను కొనసాగించడానికి అవకాశాలను పెంపొందించారు.

ఈ ఆర్డునెన్సు ఫ్యాక్టరీలు జాతీయ భద్రతదృష్ట్యా రహస్యంగా వుంచవలసిన జాబితాలోని వస్తువులకు తోడు, శతఘ్నులు, భారీ ఫిరంగులు, తుపాకుల గొట్టాలు, తేలిక్క మరఫిరంగులు చిన్నరకం ఆయుధాలు, బాంబులు తోటాలు, యితర ఆయుధాలు, ప్రేలుడు వస్తువులను తయారు చేస్తున్నాయి.

ఆదిలాబాదు తాలూకాలో ఆగస్టు 29 వ తేదీ శుక్రవారమునుండి 31 వ తేదీ వరకు కుండపోతగా వర్షం కురిసినందున భరంపూర్ గ్రామంలో పశువులు చాలా నష్టమైనవి.

నది ఒడ్డుననున్న పంటలు పూర్తిగా నష్టమైనవి. ఎన్నో ఇండ్లు కూలిపోయినవి. ఈ పంటపోయిన మరొక పంట లేదు. ఆదిలాబాదు తాలూకాకు ఐదారు చెరువులు కలవు- ఇవి వ్యవసాయానికి చాలవు ఊడా. తాలూకాలో ఉన్న 119 గ్రామాలకు గ్రామానికి ఒక చెరువైనా ఉండాలి. రాకపోకలకు వర్షాలవల్ల ఆటంకము కలిగినది.

తోటపల్లిలో కలరా

తోటపల్లి, సెప్టెం 9

కరీంనగరం తాలూకాకు చెందిన తోటపల్లి గ్రామంలో కలరా వ్యాధి వ్యాపించి ఇంతవరకు 6 గురు మనుష్యులు చనిపోయినారు. చాలా మంది ఈవ్యాధికి గురియై చికిత్సపొంది బాగుపడినారు. కలరా ప్రారంభమైన తక్షణమే కరీంనగరం నుండి జిల్లా హెల్తు ఆఫీసర్ శ్రీ శాచీగారు, హెల్తు ఇన్స్పెక్టర్ శ్రీ జమీలొద్దీన్ గారలువచ్చి రాదయచేసి 1500 మందికి ఇనాకులేషన్ చేసినారు మందులు వచ్చి రాసరఫరాచేస్తూ శ్రీ జమీలొద్దీన్ గారు తోటపల్లిలో నే మకాంపెట్టుకొని వ్యాధికి మూలమగు చెరువునీళ్లను త్రాగకుండా ఆపివేసినారు. శ్రీయుతులు ప్రకాశరావు, వెంకట్రావు, బి.వి రామారావు, రమేష్ మున్నగు ప్రముఖులు ఇల్లిల్లుతిరిగి రోగులయోగక్షేమాలు తెలుసుకొని సేవజేస్తున్నారు.

వరద బాధితులకు ఎక్కువ సహాయ మివ్వాలి

వ్యవసాయ మంత్రివద్దకు ప్రతినిధి వర్గం

హైదరాబాద్, సెప్టెంబర్ 9

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మాగంటి మాధవరావు నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం వ్యవసాయమంత్రి పి. తిమ్మారెడ్డిని కలసి ఇటీవలి వర్షాలు వరదలవల్ల లక్షట్టిపేట, ఆసిఫాబాద్, సిర్పూర్, చెన్నూర్ తాలూకాలలో కల్గిననష్టాన్ని నివేదించినది.

గోదావరి, పైన్‌గంగా, పెద్దవాగు వరదలు, కడంప్రాజెక్టుకుగండ్లుపడటంవల్ల ఈజిల్లాలో విపరీత నష్టాలు కలిగినవి. పెద్ద వాగువరదలవల్ల ఆసిఫాబాద్, సిర్పూరు, చెన్నూరు తాలూకాలలో దాదాపు నలుబది గ్రామాలకు అధిక నష్టం కలిగినది. పెక్కు గ్రామాలు నీటమునిగి చాలా ఇండ్లు గుడిసెలు కూలిపోయినవి. పశువులు, గొర్రెలు, మేకలు కొట్టుకొనిపోయినవి. రోడ్లు తెగిపోయినవి. బ్రిడ్జిలు తెగినవి.

వడ్లగూడెం, మోట్లగూడెం, అండవల్లి, భీజా, నందిగామ్, గోడవల్లి, వెంకటి పంచకల్ పేట, తుంపల్లి, బారెగూడా, ముంగ్డ మున్నగు గ్రామాలు ధ్వంసం అయినవి.

ఇండ్లు కూలిపోయినవారికి రు 30 చొప్పున ఇవ్వడం సమంజసమేనని అయితే వీరికి ఇండ్లు కట్టుకొనడానికి కలవ ఇప్పించాలని మంత్రితో ప్రతినిధి వర్గం కోరినది. తక్కా వీలప్పులు ఇవ్వాలని ప్రజలసహాయానికి పనులు ప్రారంభించాలని అంటువ్యాధుల నిరోధక చర్యల ప్రారంభించాలని సూచింపబడినది.

కూరగాయల ధరలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, సెప్టెంబరు 9

120- శేర్లు.	పల్లాటక్కంటికి	
దొడ్డుబియ్యం	54-0-0	57-0-0
వెంబర్లు కొ॥	67-8-0	61-8-0
సాంబర్లు పా॥	67-8-0	70-0-0
శూకలు	84-0-0	44-0-0
వరంగల్ సా॥	68-0-0	72-0-0
గందులు పెద్దవి	57-0-0	58-0-0
కందులు చిన్నవి	50-0-0	55-0-0
మినుములు	50-0-0	52-4-0
పెసగలు	57-0-0	58-0-0
శెల్లం	45-0-0	54-0-0
పెసర్లు	58-0-0	60-0-0
తెల్లజొన్నలు	41-8-0	43-0-0
పచ్చజొన్నలు	39-8-0	41-0-0
మిరపకాయలు	160-0-0	210-0-0
నమపు	54-0-0	57-0-0
వుల్లిగడ్డ కొ॥	18-0-0	29-8-0
చింతపండు కొ॥	50-0-0	65 0-0
వల్లపులువలు	88-0-0	89-0-0
తెల్లనువ్వులు	100-0-0	112-0-0
సద్దలు		40-0-0
లోధప్ శక్కర	(నం॥18)	106-4 0
పెద్దకందిపప్పు	77-0-0	88-0-0
చిన్నకందిపప్పు	72-0-0	75-0-0
పెసరపప్పు		70-0-0
పెసరపప్పు	70-0-0	80-0-0
మినుపపప్పు		70-0-0
లంకపిండి		7-0--0-0
ఆముదాలు	61-0-0	62-0-0
12 శేర్ల మణుగు		
అల్లం		9-0-0
మెల్లిగడ్డ	11-0-0	12-0-0

బాంబర్లు ఢీకొని 11 గురి మృతి

వాషింగ్టన్, సెప్టెం 9

గతరాత్రి ఫ్లీట్ వైల్డు విమానాశ్రయంలో రెండు జయంటు బి-52 జెట్ బాంబర్లు ఢీకొన్న ప్రమాదంలో 11 మంది వైమానికులు చనిపోయారు, మరో నలుగురు గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ ఢీకొని మంటలు మండి చెల్లాచెదరుగా విరిగిపడిపోయిన విమాన భాగాలు ఒకమైలు ప్రాంతం వరకూ చెదిరిపడ్డాయి.

మద్రాసువద్ద ఫోర్స్ లాండింగ్

మద్రాసు, సెప్టెం 9: గతరాత్రి మద్రాసునుండి బయలుదేరిన సైటు ఏర్ మేల్ విమానం మీనంబాకం విమానాశ్రయం రన్ వేపై ఫోర్స్‌లాండింగ్ జరిగి ప్రక్కకు వెట్టుకుపోయి చెడిపోయింది. తపాలుగాని, ప్రయాణీకులుగాని సుఖంగానే ఉన్నట్లు కనుగొనబడింది.

పల్కుమానె	17-14-0
ఆలుగడ్డలు	5-0-0

ఈప్రకారము యీరోజు అయిన దరలు వ్రాయించినాము గిట్టిన వరుకులు పంపవచ్చును. తెప్పించుతో వచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైదరాబాదు, సెప్టెంబరు 5

బంగారం	107-8-0
అశోక చీపులు	108-0-0
నవరము	72-0-0
వెండి తు. 100 కి.	184-0-0
చిల్లరకు 1 కి.	1-18-9

VARMA PHARMACY PRIVATE Ltd.,
POONA - 2.

కజ్‌గజ్ ఆయింటుమెంటు

ఈ మందు గజ్జి, మరియు కొన్ని చర్మ వ్యాధులకు పనిబడును. ఇందు యుండునటువంటి మందులు చర్మవ్యాధులను దూరము చేసి ఎటువంటి హానికూడా చర్మమునకుకలుగనీయదు అన్ని పుండ్లకు ప్రతి చర్మవ్యాధికి చాలా పనిచేయును.

ప్రతిచోట అమ్మబడును.

సెప్టెంబర్ 12 శుక్రవారంనుండి గొప్ప విడుదల

వినాయకచవితికి ఉత్తమ ఆకర్షణీయ చిత్రము

ఏ.వి.ఎం వారి

భూకైలాస్

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, జమున, సరోజ, హెలెన్, కమలాలక్ష్మణ్, గోపీకిషన్.

ప్రభాత్ హైదరాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు :- 2-45; 6-0; 9-30 గం॥

AVM నిర్మాణము

(Bahar)

ప్రేక్షకుల కోరికపై తిరిగి

12-9-1958 నుండి విడుదల

(వారము రోజులు మాత్రమే)

సరసువారి "భలేరాముడు"

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి.

ప్యారడైజ్ సికింద్రాబాద్.

[Cima] (రాజశ్రీ విడుదల)

రేపు సా॥ 3-30 గంటలనుండి మహత్తరమైన విడుదల.

మధ్యతరగతి కుటుంబ జీవితములను చిత్రించిన గాథ.

పద్మశ్రీ నర్గిస్: గృహిణిగా నటించినది.

పుష్ప పిక్చర్స్ వారి

ఘర్ సంసార్

తా॥ నర్గిస్, బాల్‌రాజ్ సహాని, రాజేంద్రకుమార్, కమ్మూ, పమ్మి, జానివాకర్.

నిర్మాత: ఎ. ఎ. నదియద్‌వాల. దర్శకత్వం: వి. యం. వ్యాస్. సంగీతం: రవి. లిరిక్స్: మజ్‌రూహ్.

అశోక్- హైదరాబాద్. & మనోహర్- సికింద్రాబాద్.

నేటిరాత్రి: "ఫాగున్" నేటిరాత్రి: "బారిష్"

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

విజయ రిలీజ్.

(Trupix)

ప్రథమ ఆంధ్రప్రదేశ్ కర్షక మహాసభ

హైదరాబాద్, సెప్టెం 9

ఆంధ్రప్రదేశ్ కర్షక మహాసభ సెప్టెంబరు 12, 13, 14 తారీఖులలో హైదరాబాదుఫార్మర్సు యూనియన్ ఆధ్వర్యాన హైదరాబాద్‌నందలి సిగ్నిలిపస్ గ్రౌండ్సులో జరుగును హైదరాబాదుఫార్మర్స్ యూనియను అధ్యక్షులు వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఆహ్వాన సంఘాధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిచే ప్రారంభోత్సవము జరుపబడును. భారత కృషక్ సమాజ్ అధ్యక్షులు, కేంద్ర సహకార శాఖా మాత్యులు, డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించెదరు- పలువురు పెద్దలు, ప్రభుత్వ శాఖల సాంకేతిక ప్రవీణులు, కర్షక ప్రముఖులు పాల్గొనగలరు.

కార్యక్రమము వివరాలివి: 12 వ తేదీ శుక్రవారమునాడు: ఉదయం గం॥ 9-12 సాయంత్రం గం॥ 1-4 ప్రతినిధుల రిజిస్ట్రేషన్, గం॥ 5-30-7 వ్వాన సంఘాధ్యక్షులు, హైదరాబాదు ఫార్మర్సు యూనియను అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి స్వాగతోపన్యాసము; ప్రారంభోత్సవము

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కేంద్ర సహకార శాఖా మంత్రి, భారత కృషక్ సమాజ్ అధ్యక్షులు డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖు అధ్యక్షోపన్యాసము- కృతజ్ఞతలు, శ్రీ జె రఘోత్తమరెడ్డి [ఉపాధ్యక్షులు], గం॥ 7-8 ఆంధ్రప్రదేశ్ కర్షక మహాసభ సమావేశము-విషయానుక్రమణిక; అధ్యక్షులు-శ్రీ పి తిమ్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ కర్షక సమాజ్ నిర్మాణ విషయముపై చర్చ- నియమావళిని రూపొందించుటకు ఉపసంఘము నేర్పాటు చేయుట 13 వ తేదీ శనివారము: ఉదయం గం॥ 10-1 గోష్ఠి: విషయము—ఉత్పత్తి, ధరలు మరియు వ్యవసాయ పన్నులు అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి సాయంత్రం గం॥ 3-6 గోష్ఠి: విషయము- వ్యవసాయమునకు నీటి పారుదల, విద్యుచ్ఛక్తి అధ్యక్షులు:—శ్రీ యల్. వెంకట కృష్ణయ్యర్ [స్పెషల్ చీఫ్ ఇంజనీరు, ఇరిగేషన్]

14 వ తేదీ ఆదివారంనాడు : ఉదయము గం॥ 10—1 గోష్ఠి.విషయము- వ్యవసాయ వరపతి, సబ్సిడీలు.

అధ్యక్షులు : శ్రీ పట్టాభి రామారావు [విద్యామంత్రి]. సాయంత్రము గం॥ 3—6 సర్వసభ్య సమావేశము : గోష్ఠులలో చేసిన సూచనలు చర్చించుట' నియమావళిని ఆమోదించుట

కృతజ్ఞతలు : శ్రీ వి. మోహన్ రెడ్డి [కార్యదర్శి] 15 వ తేదీ సోమవారం నగరమందలి ముఖ్య ప్రదేశములను దర్శించుట. ఉదయము: [1] ఉస్మాన్ సాగర్, [2] రాజేంద్రనగర్ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రము. మధ్యాహ్నం : సాలార్ జంగ్ మ్యూజియమ్.

16వ తేదీ కార్యక్రమములో పాల్గొనుట ప్రతినిధులు ఇష్టమునకు వదలబడినది. వీటికి అవసరమగు బస్సు ఛార్జీలు, సాలార్ జంగ్ మ్యూజియమ్‌కు ప్రవేశరుసుము భరించవలసి వుండును.

సభకు విచ్చేయువారు ప్రయాణపు ఖర్చులుతామేభరించవలసియుండును.

నగరములో ఉత్తమశ్రేణి శాకాహార, మాంసాహార భోజన వసతి గృహములు సభావరణకు సమీపమున చాల గలవు. భోజన వసతి ఖర్చులు తామే భరింపవలెను. కోరిన వారికి వసతి మాత్రము సభావరణ స్థలమందు ఉచితముగా ఏర్పాటు చేయబడును.

సభావరణ స్థలసమీపములో భోజన వసతిగూడ ఏర్పాటు చేయబడును. మామూలు రేటు ప్రకారము భోజనము పెట్టబడును.

హోటళ్ళలో బస చేయదలచిన వారు ముందుగా తెలియజేసినయెడల రిజర్వేషను చేయబడును. తమ సమ్మతితోపాటు వారు బస చేయదలచిన హోటలు, అడ్వాన్సు రూ/-[అయిదు రూపాయలు] పంపిన యెడల హోటలులో రిజర్వేషను చేయబడును

....—

వరదబాధితులకై విరాళాల సేకరణ

నిర్మల్, సెప్టెం 9

ఇటీవలి గోదావరివరదలవల్ల బాధపడిన నష్టపడిన ప్రజల సహాయార్థం భారత సాంఘిక సేవాశాఖ నిర్మల్ విభాగంవారు నగదు, వస్త్రాలు విరాళాలుగా సేకరిస్తున్నారు. ఒక్క సెప్టెంబరు 5వ తేదీనాడే ఆర్మూరు తాలూకా గ్రామాల్లో రెండుగంటలు పర్యటించగా రు— 515 50లు వసూలయ్యాయి.

[ఎ— ఎన్— ఎస్—]

ఆంధ్రప్రదేశ్ టాక్సీ డ్రైవర్ల సంఘం

హైదరాబాద్, సెప్టెం 9

ఆంధ్రప్రదేశ్ టాక్సీ డ్రైవర్ల సంఘ అధ్యక్షులుగా వ సాంబమూర్తి ఎన్నికయినారు. మిగతా కార్యవర్గం ఈ విధంగా ఉన్నది:- ఉపాధ్యక్షులు రాజమల్లయ్య ప్రధాన కార్యదర్శి అజ్జార్ ఖుర్షీద్ సహాయ కార్యదర్శి మహ్మద్ అలీమ్.

హరిజన దినోత్సవం

కోరంగి, సెప్టెంబర్ 9

ఇటీవల కాకినాడ తాలూకా కోరంగి గ్రామంలో హరిజన దినోత్సవం, హరిజన దేవాలయ ప్రవేశం, సమష్టి ప్రార్థనలు జరుపబడెను.

శ్రీ సాక సూర్యచంద్ర రాజుగారి నాయకత్వమున హరిజనవాడ పారిశుద్ధ్యం చేయబడెను. తదుపరి స్థానిక విస్తీర్ణాలయంలోకి శ్రీ వీర సూర్యరావు (యస్. ఎల్. సి. యస్. అధ్యక్షులు) గారి నాయకత్వంన హరిజనులు ప్రవేశించి సమష్టి ప్రార్థనలు జేసిరి.

జిల్లా సోషల్ వెల్‌ఫేరు డిపార్టుమెంటువారు ఏర్పాటుజేసిన బహిరంగసభకు శ్రీ వీర మీరయ్య (జిల్లా యస్. సి యస్. అధ్యక్షులు)గారు అధ్యక్షత వహించిరి. స్థానిక సోషల్ వెల్‌ఫేర్ ప్రాథమిక పాఠశాల బాలబాలికలు "వందేమాతరం" జాతీయ ప్రార్థనగీతంతో సభ ప్రారంభింపబడెను.

శ్రీ నేరేడుమిల్లి నాగేంద్రుడుగారు అతిథులను పరిచయంజేయుచు "హరిజన దినోత్సవం" యొక్క ఉద్దేశం తెలియజేయుచు హరిజనసేవా సంఘాలు వాటిని విస్మరించరాదని నుడివిరి.

సభాధ్యక్షులు శ్రీ వీర మీరయ్యగారు తమ ఉపన్యాసములో గౌతమబుద్ధుడు, రవీంద్రనాథ్ ఠాకూర్, బాబా సాహెబ్, డా॥ బి. ఆర్. అంబేడ్కర్, మహాత్మాగాంధిగార్ల జీవితం గూర్చి క్లుప్తముగా చెప్పుచు అంబేడ్కరుగారు హరిజనులలోపుట్టి తన స్వజాతికి దేశమునకు అపార సేవజేసిన మహనీయుడనిరి.

శ్రీ మీరయ్యగారు ఇంకా ఇలా అనిరి: "గాంధిమహాత్ముని రాజకీయాలతో నేను ఏకీభవించలేను. కానీ మహాత్ముడు హరిజనులకు జేసినసేవ అపారం. అది ఎవ్వరూ కాదనలేరు వారిని ప్రతి హరిజనుడు ఉదయ. సాయంకాలం ఒకసారి తలంచుకొంటూ వారి ఋణవిముక్తులు కావలసినదిగా నుడివిరి.

"హరిజన సేవాసంఘాలలో పెద్దలు స్వార్థం, శేషజమ్ ఎడటివారి హృదయాలలో గల మాలిన్యమును తుడిచివేసిన హరిజనులు త్వరగా అభివృద్ధిచెందుటకుమార్గమేర్పడగలదు"

....—

గ్రంథాలయ సంఘానికి ప్రభుత్వ సహాయానికై అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెంబరు 9

ఆంధ్రదేశంలో గత అర్ధ శతాబ్దానికి పైగా జరిగిన సర్వతోముఖాభివృద్ధికి గ్రంథాలయోద్యమం నిర్వహించిన పాత్రను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం పక్షాన రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావుకు ఈ నెల 5 వ తేదీన ఒక మెమొరాండం సమర్పించడం జరిగింది. అందులో గ్రంథాలయోద్యమాన్ని సుసంఘటితం చేయడానికీ, తద్వారా దేశాభ్యుదయానికి కృషి చేయడానికీ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం చేసినసేవ స్థూలంగా పొందుపరచబడింది. జాతీయ పునర్నిర్మాణ యుగంలో పండిత నెహ్రూ ఆశించిన రీతిని విస్తృతంగా గ్రంథాలయోద్యమ వ్యాప్తి జరగాలంటే అవసరమయ్యే కనీస కార్యక్రమాన్ని వివరిస్తూ దాని నిర్వహణకు ప్రభుత్వం చేయవలసిన కనీస సహాయాన్నయినా చేయవలసిందిగా మెమొరాండంలో విజ్ఞప్తి చేయబడింది. ఈ రాయబారానికి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం నాయకత్వం వహించారు. మంత్రి మెమొరాండం పట్ల తమ ఆసక్తిని కనబరుస్తూ ప్రభుత్వ పక్షాన చేయదగిన సహాయం గురించి ఆలోచిస్తామన్నారు.

దాక్షిణాత్య శిల్పనైపుణ్యం: నటరాజకాంస్యవిగ్రహం

లేఖావళి

"తెలంగాణా రైతు దుస్థితి"

అయ్యా!

సెప్టెంబర్ 6 నాటి మీ పత్రికా సంపాదకీయంలో తెలంగాణా రైతుల నిజపరిస్థితిని ఉన్నదున్నట్లుగా వివరించారు పెద్దలు వారికీ, ప్రజానీకానికీ.

అతి వృష్టిచే, తెలంగాణంలోని నేటి పంటల పరిస్థితి ఎంతో అసంతృప్తి కరముగా, హృదయవిదారకంగా ఉంది. "తెలంగాణా గ్రామ ప్రదేశాలలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారం" ఇది నగ్న సత్యం ... విశేషించి, తెలంగాణా రైతులకు వేరే ఇతర వృత్తులు, పరిశ్రమలు లేవు .... అందువల్ల వాళ్ళ జీవనం, కేవలం వ్యవసాయం పైననే పూర్తిగా ఆధారపడి ఉంది ... వ్యవసాయం దెబ్బతిందంటే రైతు జీవితం కూడా దెబ్బతిన్నట్టే.

"ఒక సంవత్సరం పంటలో నష్టము జరిగినచో దాని ప్రభావం, ఫలితాలు నాలుగైదు సంవత్సరాల వరకు నిలిచి ఉంటవి" ఒక సంవత్సరం వ్యవసాయం దెబ్బతిన్నదంటే, తిరిగి పరిస్థితిని సరిదిద్దుకోవాలంటే, కష్టజీవియగు, తెలంగాణా పేద రైతుకు కొన్నిపట్లు పట్టుతుంది. మీదుమిక్కిలి ఋణభారము, ప్రభుత్వ పన్నులు తెలంగాణా రైతును అణచుచున్నవి.

మరొకటి, ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవమప్పుడు, ప్రాంతీయ దురభిమానంలేకుండా, తెలంగాణా రైతుకు సైతం, ఎన్నో అభివృద్ధి పథకాలను ఏర్పరుస్తామనీ, సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడ్తామనీ. ఆశలు పెట్టారు. ఇవి ఎంతవరకుపూర్తిచేయబడుచున్నాయి.

ఏ ది ఎలాగైనా, ప్రభుత్వమువారు తెలంగాణా రైతుల సర్వవిధాల ఆదుకొని, తోడ్పడాల్సి ఉన్నది.

హైదరాబాదు 9-9-1958 } ఇట్లు బాసాని సుదర్శన్ రెడ్డి

...—

ఇద్దరు కోర్టు ఉద్యోగుల విచారణ

హైదరాబాద్, సెప్టెం 9

ఇద్దరుకోర్టుఉద్యోగులు వెంకటావు జెల్లిఖ్ సయ్యద్ ఉస్మాను సిటీ క్రిమినల్ కోర్టు ఫస్టుక్లాస్ మెజిస్ట్రేటు మహేశ్ నారాయణచే విచారింపబడుచున్నారు. వీరు కోర్టు కస్టడీలో గలరు. 27680 విలువగల గంజాయి మరియు హెరాయిన్‌ను దుర్వినియోగం చేశారు. .....

బొంబాయి విభజనకై మిరాజ్ హిందూమహాసభ తీర్మానం

మిరాజ్, సెప్టెం 9

ప్రస్తుత బొంబాయి రాష్ట్రాన్ని మహారాష్ట్ర, గుజరాత్, మహారాష్ట్రాలుగా విభజించవలసిందని కోరుతూ స్థానిక హిందూ మహాసభ వారు ఒక బహిరంగ సభలో నిన్న తీర్మానించారు. ఈ సభలో అహ్మదాబాద్ సత్యాగ్రహోద్యమం బలపరచబడింది కూడా.

.....

పాకిస్థాన్ యుద్ధ ప్రచారంపై శ్వేతపత్రి ప్రతిపాదన ఏమీ ఉండదు

న్యూఢిల్లీ, సెప్టెం 9

ఇండియాపై పాకిస్థాన్ జరపాగిస్తున్న యుద్ధప్రచారాన్ని గురించి 1957లో ప్రతిపాదించినట్లు యీమారు భారతప్రభుత్వం శ్వేతపత్రాన్ని ప్రతిపాదించ దలచడంలేదని లోకసభలో వేడొకప్రశ్నకు ప్రధాని శ్రీ నెహ్రూ జవాబిచ్చారు

లోక సహాయక సేవ శిక్షణ శిబిర ప్రారంభోత్సవం

రహదారి శాఖామాత్యులు మందుముల నరసింగరావుగారిచే

ఎమ్మిగనూరు, సెప్టెం 9

"భారతదేశపు అభివృద్ధి సేవాతత్పరత చిత్తశుద్ధి, పట్టుదల కలిగినటువంటి యువకులమీద ఆధారపడివుంది స్వయం సహాయక, సమాజసేవ ప్రీతి యువకునిలో పెంపొందిననాడే మనం సాధించిన భౌతికాభివృద్ధి సఫలీకృతమౌతుంది. అటువంటి క్రమశిక్షణను అలవరచుకొని దేశశాంతి భద్రతలకు చేయూతనిస్తూ దేశాభివృద్ధికి పాటుపడండి" అంటూ ఆంధ్రప్రదేశ్ రహదారి శాఖామాత్యులు శ్రీ మందుముల నరసింగరావుగారు 3—9—58న ఎమ్మిగనూరులో ఏర్పాటు చేయబడిన లోక సహాయక సేనా శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ అందలి అభ్యర్థులను ఉద్బోధించారు ప్రజలు సోమరిగాను, విమర్శకులుగాను తయారౌతున్నారని చెప్తూ ప్రతిపౌరుడు తన బాధ్యతను గుర్తెరిగి పౌరాభివృద్ధికి కంకణం గట్టుకొని ఐక్యంగా పనిచేసిననాడే మనం సాధించిన స్వరాజ్యానికి సత్ఫలితం చేకూరగలదన్నారు.

అంతకుముందు కర్నూలుజిల్లా కలెక్టరు శ్రీ బి.ఎఫ్. దితియాగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు. "యీ శిక్షణ కాలంలో అభ్యర్థులకు సంఘభావము, క్రమశిక్షణ, స్వయంరక్షణ, అలవడగలవు. ఇందివ్వబడు శిక్షణను మీరు నిజరూపంలో గ్రహించి దేశాభివృద్ధికి పాటుపడండి."

తర్వాత శిబిరాధికారి క్యాప్టన్ శ్రీ ఆర్.వి. నాయక్‌గారు మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శిబిరము యొక్క ఉద్దేశ్యాలను శిబిరజీవితాన్ని క్లుప్తంగా తెల్పారు.

.....

స్వస్తిక్ బాబిను ఫ్యాక్టరీ

200 మంది పనివారల సమ్మె

హైదరాబాద్, సెప్టెంబరు 9

ఆజమాబాద్‌లోని స్వస్తిక్ బాబిన్ ఫ్యాక్టరీకి చెందిన 200 మంది పనివారలు నేటినుండి సమ్మెచేస్తున్నారు. నిన్న వీరు ఒక గంటసేపు పనిమానివేశారు. ఈ పనివారలు ఇప్పుడు ఇస్తున్న రు. 17 కరువుభత్యంకాకుండ. 26 కరువు భత్యాన్ని ఇవ్వాలని పనివారల వర్గీకరించాలని కోరుతున్నారు.

ఏజన్సీ ప్రాంత వరద బాధితులకు సహాయం

శ్రీమతి పి. వాణీ రమణారావు (ఎం.ఎల్.ఏ) విజ్ఞప్తి

దుమ్మగూడెం, సెప్టెం 9

శాసన సభ్యురాలు శ్రీమతి పి వాణీ రమణారావు క్రింది ప్రకటన చేస్తున్నారు: "భద్రాచలం,నూగూరు, రంపచోడవరం తాలూకాలలోని గోదావరి నదీతీర ప్రాంతమంతా వరద నీటితో పూర్తిగా మునిగిపోయింది. విపరీతమైన నష్టానికి ప్రజలు గురి అయ్యారు. మునిగిపోయిన గ్రామాలలో ఉన్న ప్రజలను రక్షణ స్థలాలకు తీసుకొని పోవడానికి తగిన ఏర్పాట్లు లేక ప్రజలు చాలా బాధపడ్డారు. నూగూరు తాలూకా తీర ప్రాంతంలోని ప్రజలకు అసలు రక్షణేలేదు. టెలిగ్రాఫ్ లైనుగాని, వైర్‌లెస్ గాని మరే యితర కమ్యూనికేషన్సు గాని లేకపోవడంవల్ల నూగూరు తాలూకాలోని ప్రజల పరిస్థితి ఎట్లా వుందో తెలియడానికి అవకాశం లేకపోయింది. దీనావస్థలోయున్న ఈ ప్రజలను రక్షణస్థలాలకు మార్చడానికి మోటారు లాంచీలుగాని, పడవలుగాని తదితర సదుపాయములు ఏమియు లేకపోవడము తద్వారా విపరీతమైన నష్టానికి గురి అవవలసి వచ్చింది. ఇతర ప్రాంతాలలో కొంప, గోడు విడిచి కనీసం ప్రాణాల నైనా కాపాడుకోడానికి లాంచీల దగ్గరకు, పడవల దగ్గరకు వచ్చిన వారి వద్ద నిర్దాక్షిణ్యంగా చార్జీలు వసూలు చేయడం, డబ్బులేని వారిని దాటించక పోవడం జరిగింది. పంట పొలాలన్నీ నీటిమయం అవడంవల్ల, వీరప్రజల పూరిగుడిసెలు కొట్టుకపోవడంవల్ల కొన్నియిండ్లు కూలిపోవడంవల్ల, ఇండ్లలో నిల్వవున్న తిండిగింజలు తడిసిపోవడంవల్ల అపారమైన నష్టం సంభవించింది.

ఇండ్లు పోయినవారికి సబ్సిడీలు యివ్వడం ద్వారాను, అడవినుండి కలప సామగ్రి ఉచితంగా మంజూరు చెయ్యడం ద్వారానూ, తక్కావీ అప్పులు తదితర ప్రభుత్వ అప్పులు వసూళ్ళు వాయిదా వేయడం ద్వారాను, పంటలు పోయిన వారికి శిస్తు రెమిషను యివ్వడం ద్వారాను వీరప్రజలకు తిండి గింజలు, గుడ్డలు ఉచితంగా సప్లయి చేయుట ద్వారాను చౌకధరల డిపోలు ప్రారంభించుట ద్వారానూ, రిలీఫ్ కమిటీలు ఏర్పరచి ప్రభుత్వం తక్షణమే తగిన సహాయం ప్రజలకు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రభుత్వ ఉత్తర్వు సరికాదని హైకోర్టుతీర్పు

చిత్తూరు పాఠశాల రికగ్నిషన్ ఉప సంహరించుకొన్న కేసులో

హైదరాబాద్, సెప్టెం 9

చిత్తూరులోని జ్యోతిరామలింగం అమల్గ మేకెడ్ హైయర్ ఎలిమెంటరీ పాఠశాలకు రికగ్నిషన్‌ను, ఎయిడ్‌ను నిలిపివేసిన రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వును ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయధనవంతులు, సాంఘిక సంస్థలు ఉదారంగా వరద బాధితులకు తోచిన రీతిగా సహాయపడగలరని గూడా ఆశిస్తున్నాను.

మూర్తి శ్రీ కె. ఉమామహేశం నేడు రద్దు చేశారు.

రికగ్నిషన్ ఉపసంహరణను సవాలు చేస్తూ ఆ పాఠశాల మేనేజర్ పెట్టుకొన్న రిట్ పిటిషన్‌ను అంగీకరిస్తూ నియమాల క్రింద అట్టి విధంగా రికగ్నిషన్‌ను, సహాయాన్నీ ఉపసంహరించుకొనే హక్కు రాష్ట్రప్రభుత్వానికి లేదని న్యాయమూర్తి అన్నారు.

1940లో ప్రారంభించబడిన ఈ పాఠశాల రికగ్నిషన్‌ను 1954 లో ప్రభుత్వం ఉపసంహరించుకొన్నది.

పాఠశాల నిర్వహణలో ఏవైనా లోపాలుంటే సంజాయిషీ అడగాలనీ అలా చేయకుండా చర్యగైకొనరాదనీ న్యాయమూర్తి అన్నారు.

డిస్ట్రిక్టు & సెషన్సుజడ్జికోర్టు- నల్గొండ

సివిల్ అప్పీల్ నెం. 24/4 Of 1958.

శ్రీ విఠల్‌రావు కొరాట్‌కర్ బి. ఎ. ఎల్. ఎల్. బి (వాల్స్) డిస్ట్రిక్టు & సెషన్స్‌జడ్జి, నల్గొండ వారి సమక్షమున

చిన్నలోయిన రామయ్య మరియు తదితరులు.

వెర్సస్

చిన్నలోయిన వెంకయ్య మరియు తదితరులు

క్లెయిమ్ :- హక్కు తెలియజేయుట మరియు ఖాయముచేయుటకు ఉత్తరువునిచ్చుట.

(1) చిన్నలోయిన వెంకయ్య తండ్రి తాయ్‌మల్లయ్య ముత్రాసు వయస్సు 45 సంవత్సరములు వ్యవసాయము నివాసము అన్నాయం మిర్యాలగూడ తాలూకా.

మిర్యాలగూడ, మున్సిఫ్ మేజస్ట్రీకోర్టులో ఒ. ఎస్. నెం. 87/1/55 తే॥ 17-8-1958 న ఇచ్చిన జడ్జిమెంటు, డిక్రీవల్ల నష్టపడియున్నందున చిన్నలోయిన రామయ్య తదితరులు చిన్నలోయిన వెంకయ్య తదితరుల మీద పైకోర్టులో అప్పీలు దాఖలుపరచియున్నారు.

మీరు కోర్టులో హాజరగుటకుగాను అనేకపర్యాయములు నోటీసులు జారీచేయబడినవి అయితే అవి మీకు ముట్టక వాపసువచ్చినవి. కావున వాదులుకోరినందువల్ల మీరు హాజరగుటకుగాను స్థానికపత్రికలో ప్రకటించనైనది. కావున మీరు 28-9-1958 స్వయముగా కాని, వకీలుద్వారా గాని కోర్టులో హాజరుకావలెను, లేనియెడల కేసు విచారించి వాదులపక్షము తీర్మానించబడును.

ఈ నోటీసు నా సంతకముతో కోర్టుముద్రతో 1958 సెప్టెంబర్ 8 వ తేదీన జారీచేయనైనది.

బై ఆర్డర్
సూపరింటెండెంట్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చిట్ టెండర్ నోటీసు

మాల్లాపల్లి పెద్ద ఊరరోడ్- జడ్చర్ల మిరియాలగూడెంరోడ్ 8 వ సెక్షన్‌లో 61 మైలు నుండి 76/4 మైలువరకున్నూ- 2 హైదరాబాద్ మల్లాపల్లిరోడ్డులో 36 మైలు నుండి 61 మైలు 6 ఫ. 548 అడుగులవరకున్నూ మెటలింగ్ చేయుటకు- నల్గొండజిల్లా- హైదరాబాదు ప్రధానకార్యస్థానంగా గల పి. డబ్ల్యు డి. మెదక్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారి చే 8-10-58 సాయంత్రం 3 గం. ల వరకు రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రవిధి పహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు స్వీకరించబడును.

టెండర్లు అదేరోజు సాయంత్రం 3-30 గం. లకు తెరువబడును. టెండరుదార్లు అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

వ. నెం	వివరములు	మల్లాపల్లి, పెద్దఊరరోడ్ మెటలింగ్ చేయుటకు	హైదరాబాద్ మల్లాపల్లిరోడ్ మెటలింగ్ చేయుటకు
1.	కంట్రాక్టు పద్ధతి	పూర్తి కంట్రాక్టు	పూర్తి కంట్రాక్టు
2.	బయానా పద్ధతి	రూ. 4,115	రూ. 2,900
3.	అగ్రిమెంటు బాండ్ వ్రాయు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	రూ. 4,115	రూ. 2,900
4.	పనిపూర్తి చేయవలసిన కాలపరిమితి	ఒక సంవత్సరం	ఒక సంవత్సరము
5.	టెండరు పత్రముల ఖరీదు	రూ. 12-50	రూ. 10-75

ప్లానులు, స్పెసిఫికేషన్లతోసహా టెండరు పత్రములు- దిగువ సంతకం చేసిన అధికారి కార్యాలయమునుండి సెట్టు 1కి అమ్మకం వన్నుతో సహా పైన పేర్కొన్న విధంగా రొఖ్ఖంగా చెల్లించి 17-9-58 నుండి 30-9-58 వరకు ఆఫీసు పనిచేయు ఏరోజైనా పొందవచ్చును.

సం. సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. తరపున మెదక్ సర్కిల్, హెడ్ క్వార్టర్స్, హైదరాబాదు.

అజంతా ఆర్టు థియేటర్సు, హైదరాబాదు.

వారిచే

హైదరాబాద్ బరకత్‌పురా లోని ఆంధ్ర యువతీ మండలి హాలులో

శ్రీ కొడాలి గోపాలరావుగారిచే రచింపబడిన.

★ దొంగవీరుడు ★

అను గొప్ప తెలుగు సాంఘిక నాటకం.

ఆదివారం 14-9-1958 ఆదివారం

రాత్రి 6-30 గంటలకు ప్రదర్శింపబడును.

పాత్రదారులు.

శ్రీ శంకర్ రావు	శ్రీ నరసింహారావు
,, రాధాకృష్ణ.	,, ప్రభాకర్ రావు
,, సత్యనారాయణ.	,, లక్ష్మీకాంతం
,, రామచంద్రమూర్తి	,, హనుమంతరావు
,, పూర్ణ చంద్రరావు	,, చక్రపాణి
,, గోవిందరావు	మాస్టర్ రామామూర్తి
లైట్టింగ్సు :	,, బి. లక్ష్మయ్య
మ్యూజిక్ :	శ్రీ పద్మారావు

ప్రవేశము

సభ్యులు, సహాయకులకు మాత్రం.

సభ్యత్వ రుసుము: రూ. 5/- 3/-, 2/-, రూ. 1/-

వేదగిరి పూర్ణచంద్రరావు, నిర్వాహకులు.

సెప్టెంబర్ 12 శుక్రవారమునుండి విడుదల.

తస్వీరిస్థాన్ వారి

* సహార *

తా॥ మీనకుమారి, ఎమ్. రాజన్, కుల్‌దీప్ కౌర్, బద్రిప్రసాద్, కన్హయలాల్, దేశిఇరాని.

సంగీతం: హేమంత్‌కుమార్. దర్శకత్వం: లేఖ్ రాజ్ భక్రి.

లిరిక్స్: భారత్ వ్యాస్.

ఒకే పర్యాయము:

దిల్ షాద్ & మినర్వా

హైదరాబాద్. సికింద్రాబాద్.

దిల్ షాద్‌లో శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు :- 12-15, 3-15 మరియు 6-30 మరియు 9-30 గం॥

గమనిక :- మీవాకుమారితో సంప్రదించుటకొరకు 100 మాటలకు మించని వ్యాసరచనలో పాల్గొనండి:

ఈ సర్క్యూటుకు రెండు ఉత్తమ బహుమతులు.

1. పురుషులకు మరొకటి స్త్రీలకు అవకాశముగలదు

మీ ఎంట్రీలను: మెసర్స్ దిల్ షాద్ ప్రయివేట్ లిమిటెడ్, సుల్తాన్ బజార్, హైదరాబాదుకు పంపండి.

నవరత్నకల్ప

కనిపెట్టినవారు

హైదరాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 17 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.

28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్ లింగంపల్లిరోడ్.

(ఫోన్: 5591) నందు

ప్రత్యేక సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు కిడిపోవుట, లుకోడర్మా, బోదకాళ్లు, మధుమేహము, మొలలు, అతిమరుపు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు

"నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa Pharmacy Jalandhar City (India)

సెప్టెంబర్ 12 శుక్రవారంనుండి

అసమాన అద్భుత సాంఘిక చిత్రము.

ఎ. వి. ఎమ్. వారి

* భాభి *

(హిందీ)

ప్రేక్షకుల కోరికపై మరియొక పర్యాయము విడుదలగుచున్నది.

అలంకార్

సికింద్రాబాదు.

(Bahar)

Edited Printed and Published by N. Narotham Reddy M. A for the Golkonda Publication Ltd at the Golkonda Patrika Press Hyderabad (A P.)